Digitized in 2006
by
Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.
(http://www.thrinaina.com)

From the original owned by
Sundarayya Vignana Kendram
and its partner Institutions

as part of the
British Library Endangered Archives Programme
supported by the
Lisbet Rausing Charitable Fund

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

Sundarayya Vignana Kendram,
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

ప్రజాశక్తి

Vol. 7, no. 9

(Aug. 29, 1945)

బెజవాడ, 1945

Record no. 683

Prajāśakti

Vol. 7, no. 9

(Aug. 29, 1945)

Bejavāḍa, 1945

Record no. 683

Reqd. No M. 4486 0-2-0

ప్రజాశక్తి

సంపుటి 7 బుధవారం 29-8-45 సంచిక 9

ప్రజాస్వామ్య స్థాపనకు ప్రతిబంధకం

బెవిన్ విదేశాంగనీతి

తాపీ మోహన్‌రావ్

“ప్రపంచంలో నూతన శాంతియుగస్థాపనకు బ్రిటిష్ లేబరుప్రభుత్వం తన సర్వశక్తులతో తోర్పడుతుందని గ్రీసు ఖైదుకొట్లలో నానా హింసల పాలవుతూన్న స్వాతంత్ర్య యోధులు, స్పెయిన్ పర్వతాలలో ప్రాణాలరచేత బట్టుకొని స్వాతంత్ర్య సమరం సాగిస్తున్న గెరిల్లాదళాలు, ఇతర దేశాల్లోని కోటానుకోట్ల ప్రజాస్వామికవాదులు నిండు హృదయాలతో ఆశించారు. ఆ ఆశకిదొక గొడ్డలిపెట్టు”, అని నూతన జకొస్లోవేకియాలోని ఒక సైనిక పత్రిక బెవిన్ ఉపన్యాసాన్ని విమర్శించింది.

బ్రిటిష్‌పార్లమెంటులోని లేబరుపార్టీ సభ్యులకే ఈ ఉపన్యాసం దిగ్భ్రాంతి కలిగించింది. “పొంగుకొస్తున్న నిరసన భావాన్ని అణచుకుంటూ, లేబరుసభ్యులు మౌనం వహించార”ని బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ‘డెయిలీ వర్కర్’ తెలిపింది.

ప్రజాశక్తులపై అపవాదు

నాజీ ఆక్రమణ కాలంలో ప్రతిఘటన ఉద్యమం సాగించిన ప్రజాశక్తులను చులకనచేస్తూ బెవిన్ తన ఉపన్యాసాన్ని ప్రారంభించాడు. విముక్తిపొందిన దేశాల విషయం చెబుతూ, “అధికారులను ధిక్కరించడమే పనిగా పెట్టుకొంది అని ఆక్రమణకాలమంతా ఈదేశాల ప్రజలకు పాఠాలు నూరిపోశారు. దీని ఫలితంగా ఆప్రజల్లో అరాజకత్వం నాటుకు పోయింద”ని బెవిన్ అన్నాడు. కట్టుదిట్టమయిన మార్గాలను వీటిని మళ్ళించడం కష్టమయిన పనన్నాడు. ఈ వాదనలో అర్థం లేదు. ఇది నీచమయిన అపవాదని ఫ్రాన్సు, యుగోస్లావియా, గ్రీసు, పోలండు....వేయి నోళ్ళతో సమాధానమిస్తున్నాయి. ఆక్రమణ కాలంలో తాము సాగించినది పట్టి అరాజకం కాదనీ, క్రమశిక్షణతోకూడుకున్న స్వాతంత్ర్య పోరాటమనీ ఈ దేశాలు చాటుతున్నాయి. భవిష్యత్ ప్రజాస్వామికరాజ్యాంగ మార్గాలను ఆపోరాటంలోనే నిర్ణయించుకొని, తు చ తప్పకుండా వాటిని అనుసరింప సాగాయి. యుగోస్లావియాజాతుల సమస్యను పరిష్కరించి - ఐక్యరాజ్యాంగానికి పునాదులు వేసింది. పోలెండులో జమీందారీ విధానాన్ని రూపుమాపారు. ఫ్రాన్సులో గుత్త వ్యాపారస్తులకు అవకాశం లేకుండా చేశారు.

ఈ విధంగా నిర్మాణయుక్తంగా సాగిన స్వాతంత్ర్య పోరాటాలు అరాజకమయమనీ, వాటి ఫలితంగా ఆయాదేశాలు అధోగతి పాలవుతున్నాయనీ ఆదేశాల అభివృద్ధి నిరోధకులు, సామ్రాజ్యవాద చీడపురుగులు గోలపెట్టారు. ఇదంతా చిరపరిచితమయిన కథే. ఈనాడు బెవిన్ కూడ ఆరాగం ఆలపించడమే కొత్తవిషయం.

ఈ ధోరణిలోనే బెవిన్ యింకా ఇలా అన్నాడు: “రాజకీయ అధికారాన్ని హస్తగతం చేసుకోవాలని చూచే వారికి ఇలాంటి పరిస్థితులు ఎంత చక్కని అవకాశం కలిగిస్తాయో ఆలోచించండి.” ప్రజాస్వామ్య వ్యతిరేక నిరంకుశవర్గాల చేతిలోకి తిరిగి పెత్తనం పోకుండా చేయడానికే ఆ దేశాల్లో ప్రజాశక్తులన్నీ సంఘటిత మయాయి. తమ దేశాన్ని పునర్నిర్మించుకుంటున్నాయి. ఈ శక్తులను చులకన చేస్తున్న తన ధోరణి ఎవరికి సహాయకారి కాగలదో బెవిన్ ఆలోచించుకుంటే బాగుంటుంది.

బల్గేరియా

ఈవిషయంలో బాల్కన్ దేశాలపట్ల ఇతని ధోరణి గమనించాలి. రుమేనియా, హంగిరీ బల్గేరియాలను గురించి చెబుతూ బెవిన్ ఇలా అన్నాడు: “ఆదేశాల్లో ఏర్పడిన ప్రభుత్వాలు ప్రజల్లో అధిక సంఖ్యాకులకు ప్రాతినిధ్యం వహించడంలేదు. వీటిని చూస్తుంటే ఒక నియంతృత్వం తొలగిపోయి మరో నియంతృత్వం ఏర్పడినట్లుంది.....త్వరలో బల్గేరియాలో ఎన్నికలు జరుగుతాయట. కాని, దేశంలోఅందరికీ ఎన్నికల స్వాతంత్ర్యంఇవ్వటంలేదు. దీని ఫలితంగా ఏర్పడే ప్రభుత్వాన్ని మేము గుర్తించము.”

ఈ దేశాల్లోని పరిస్థితులేమిటో కొంచెం చూద్దాం. రెడార్మీ సహకారంతో విముక్తి పొందిన తరువాత బల్గేరియాలో ప్రజాస్వామిక పక్షాలన్నీ కలిసివున్న ప్రభుత్వం ఏర్పడింది. కమ్యూనిస్టుపార్టీ, సోషల్‌డెమాక్రటిక్ పార్టీ, వ్యవసాయపార్టీ - యీ మూడు కలిసి దీనిని ఏర్పాటుచేశాయి. అధికారంలోకి వచ్చినదే తడవుగా దేశాన్ని ప్రజాస్వామిక పద్ధతులపైపునర్నిర్మింప సాగిందీప్రభుత్వం. ముఖ్యంగా వ్యవసాయరంగంలో జమీందారుల, దేశద్రోహుల భూముల్ని స్వాధీనం చేసుకొని పేదరైతులకు పంచిపెట్టింది. బల్గేరియా అభివృద్ధి నిరోధకులకు, సామ్రాజ్యవాదులకు ఈ ప్రభుత్వం కంటిలో నలుసయింది. దీనికి వ్యతిరేకంగా వారు విషప్రచారం సాగించారు. అదంతా కమ్యూనిస్టు నియంతృత్వ మన్నారు. ఈ ప్రభుత్వాన్ని గుర్తించనంది అమెరికా ప్రభుత్వం. మొన్న 26 వ తేదీని జరుపదలచిన ఎన్నికలకు అది నిర్ణయించిన నిబంధనావళికూడా సక్రమమయినది కాదనింది. బ్రిటన్ అమెరికా, సోవియట్ ప్రభుత్వాల తనిఖీకింద ఎన్నికలు జరగాలనికోరింది బ్రిటిషుప్రభుత్వం. బల్గేరియాలోని ప్రజాస్వామ్య వ్యతిరేకులకు ఇదొకచక్కనిఅవకాశం యిచ్చింది. ప్రభుత్వం వ్యతిరేకపట్లకతను తెల్పుతూనలుగురుమంత్రులు రాజీనామా యిచ్చారు. ఈమంత్రులెలాంటి వారో చూడండి. వీరిలో ఒకడు వ్యవసాయపార్టీ సభ్యుడు. కమ్యూనిస్టులతో కలిసి పనిచేయాలనే సూత్రాన్ని వ్యతిరేకించినందుకు ఆపార్టీ ఇతన్ని వెళ్ళగొట్టింది. మిగిలినవారుకూడా ఇతనివంటి ఐక్యతా వ్యతిరేకులే. వీరి వైఖరిని తూర్పారబట్టి వ్యవసాయపార్టీ, సోషల్‌డెమాక్రటిక్‌పార్టీలు ఖాళీఅయిన స్థానాల్లోకి కొత్త మంత్రులను వెంటనే పంపాయి. ఐక్య సంఘటనకు భంగం రాకూడదన్న సంకల్పాన్ని దృఢపరిచాయి.

రుమేనియా

ఇక రుమేనియా విషయం చూద్దాము. విముక్తి పొందిన తరువాత రుమేనియాలో ఫాసిస్టు అనుకూల ప్రభుత్వం ఏర్పడింది. కాని ప్రజాశక్తులు సంఘటితమై శీఘ్రకాలంలోనే దానిని కూలదోసి ప్రజాప్రభుత్వాన్ని నెలకొల్పాయి. ఈప్రభుత్వం కూడా బల్గేరియా ప్రభుత్వంలాగా ప్రజాస్వామిక పద్ధతులపై దేశాన్ని పునర్నిర్మింపసాగింది. మొదటినుంచీ కొందరు ఈ కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తూ వచ్చారు. వారిలో ముఖ్యుడు మాన్యు. ఇతనికి ‘రైతుపార్టీ’ అని ఒకపార్టీ ఉంది. కాని, నిజానికది అభివృద్ధినిరోధక జమీందారీ వర్గాలకు కంచుకోట. ఈమాన్యు 1937 డిసెంబరులో - ప్రపంచ ప్రజంపై హిట్లరు ముసోలినీలు కత్తులు నూరుతున్న రోజుల్లో ఏమన్నాడో చూడండి:

“ముసోలినీ, హిట్లరూ మనకు ఆదర్శపురుషులు. వీరు అద్భుతమైన కార్యదీక్షతో తమ దేశాల్లో ఉజ్వలచైతన్యం కలిగించారు. అమోఘమైన వీరినాయకత్వంక్రింద ఆదేశాలు సాధించిన విజయాలకు ప్రపంచ మంతా గుటకలువేస్తూంది.....వీరికి మనం జోహారులందజేయాలి.” ఈ విధంగా ఫాసిస్టుపిశాచాలను ఆరాధించే ఈనీచుడు, రుమేనియాలోని ఐరన్‌గార్డులనేఫాసిస్టుసంస్థతో చేతులుకలిపాడు, దానితో కలిసి ఎన్నికలలో పోటీచేశాడు. గ్రెవిటా, [illegible]రియా అనే ప్రదేశాల్లో జరిగిన కార్మిక ప్రదర్శనాలను నెత్తురుటేరులలో ముంచెత్తడానికి సాయం చేశాడు. ఆ విధంగా ఆంటొనెస్కు ఫాసిస్టు నియంతృత్వానికి రాజబాట వేశాడు.

ఈనాడు వీరు నిర్వహిస్తున్నపాత్ర ఏమిటి? దేశంలో కమ్యూనిస్టుపార్టీ, సోషల్ డెమాక్రటిక్‌పార్టీ, వ్యవసాయపార్టీ, ట్రేడ్‌యూనియన్ ఫెడరేషన్ మొదలైన ప్రజాస్వామిక సంస్థలన్నీఏకమై ‘జాతీయ ప్రజాస్వామిక ఐక్యసంఘటన’గా ఏర్పడి ప్రజలను ముందుకు నడుపుతున్నాయి. ఈ ఐక్య సంఘటనను విచ్ఛిన్నంచేసి, ప్రజల్ని తిరిగి జమీందారీయుగపు బానిసత్వంలో కూలద్రోయడానికి మాన్యు కుట్రలు సాగిస్తున్నాడు. ఇతను, ఇతని ముఠా మైకేల్ రాజుచుట్టూ చేరారు. వీరి అండ చూచుకొని మైకేల్‌రాజు రుమేనియాలో కొత్త ప్రభుత్వ స్థాపనకు పూనుకోవాలని ఆందోళన ప్రారంభించాడు.

ఇప్పుడున్న ప్రభుత్వం నిజమయిన ప్రజాస్వామిక ప్రభుత్వమని సోవియట్ అధికారుల పత్రిక ఇజ్వెస్టియా ప్రకటించింది. బల్గేరియాలో ఎన్నికల నిబంధనలు ప్రజాస్వామికమైనవే అని కూడా చాటింది. కాని బ్రిటన్, అమెరికాలు దీనికి వ్యతిరేకమయిన దృక్పథాన్నవలంబించాయి.

గ్రీసు విషయంలో

ఈ దేశాల్లో ఎన్నికలపట్ల ఇలాంటి వైఖరి అవలంబించిన బెవిన్ గ్రీసు విషయంలో ఎలా ప్రవర్తిస్తున్నాడో చూడండి. గ్రీసులో ఇప్పుడున్న సామ్రాజ్యవాద ప్రభుత్వం ఎన్నికల విషయంలో చాల అక్రమంగా ప్రవర్తిస్తూంది; కాబట్టి ఈ ఎన్నికలలో మేము పాల్గొనదలచుకోలేదు. అని గ్రీకు లిబరల్‌పార్టీ నాయకుడు ప్రకటించాడు. కాని బెవిన్‌కి అక్కడ ఎన్నికల విధానంలో ఆక్షేపించతగ్గది ఏమీ కనబడలేదు.

ప్రజాస్వామ్య స్థాపనకు విరుద్ధం

దీనినిబట్టి ఒకవిషయం స్పష్టమవుతూంది. బ్రిటిష్, అమెరికన్ ప్రభుత్వాలు అవలంబిస్తున్న వైఖరి విముక్తిపొందిన యూరప్‌లో ప్రజాస్వామ్యస్థాపనకుప్రతిబంధకం కాగలదు. అభివృద్ధి నిరోధక, ఫాసిస్టు అనుకూలశక్తులు తలెత్తి విజృంభించడానికి అవకాశం కలిగించగలదు.

స్పెయిన్ విషయంలో బెవిన్ వెల్లడించిన విధానం దీనిని మరింత స్పష్టంచేస్తూంది. ఏతటస్థవిధానం పేరుతో లోగడ స్పెయిన్‌లో ఫాసిస్టు నియంతృత్వం ఏర్పడడానికి అవకాశం కలిగించారో, ఆతటస్థ విధానాన్నే ఇకమీదటకూడ అనుసరిస్తారట బ్రిటిషు ప్రభుత్వం. ‘బ్రతికామురా బాబు’ అని ఫ్రాంకో ముఠా ఆనందంతో అప్పుడే నిట్టూర్పు విడిచింది. చర్చిల్ నాయకత్వంక్రింద అవలంబించిన విదేశాంగనీతికి అనుగుణ్యమైన దానినే లేబరు ప్రభుత్వంకూడ అనుసరిస్తుందని బెవిన్ అన్నాడు. అందుకేమీ సందేహంలేదని అతని ఉపన్యాసం రుజువుచేసింది. హాంకాంగును తిరిగి జేబులో వేసుకుంటామని అనడం మరోనిదర్శనం. అందుకే తక్కినవారంతా

(మిగతా 2 వ పేజీలో)

Microfilmed from photocopy

Roja Muthiah Research Library, 3rd Cross Road, C P T Campus, Taramani, Chennai - 600 113, India.

చల్లపల్లిలో

రైతు సంఘ ఆఫీసుపై దాడి

దివితాలూకా రైతుసంఘం 1933 నుండి రైతాంగంయొక్క న్యాయమైన హక్కుల కొరకు పోరాడుచున్నది. కొత్తమాగానులకు ప్రభుత్వం వేయబూనుకున్న యకరానికి రు. 25 ల నజరానాను 40 వేల యకరాల మీద పడకుండా రద్దుచేయించింది. జమీందారు కొత్త మాగానులకు అదనపుశిస్తు వేయబూనుకుంటే, సుమారు 10 సం॥లు మంగళాపురం దావా నడిచి, జమీందారు కుతంత్రాలను భగ్నంచేసింది. దానితో గ్రామాలమీద అదనపు శిస్తు వేయడానికి లెక్కలు తయారుచేసినగూడ ధైర్యం చాలక ఎస్టేటువారు మూసుకు కూర్చోవలసి వచ్చింది.

జమీందారు దావాలో ఓడిపోయికూడా, తనకు హక్కులేని పోరంబోకులు, గోభూములు, పుంతలు, డొంకలు, స్మశానాలు మ్రింగడానికి పూనుకున్నారు. జమీందారుకు పోరంబోకులమీద ఏవిధంగా హక్కులేవో రైతులలో ప్రచారంచేసి, సంఘటితపరచి, సాముదాయిక భూములు జమీందారు వాత బడకుండా రైతుల హక్కులను నిలబెట్టుటకు పూనుకొన్న రైతుసంఘం జమీందారుకు కంటక ప్రాయంగాఉన్నది. బోదుల తవిరీకులు, పట్టా ట్రాన్సుఫర్లు, అదనపు శిస్తులు మొదలగు సమస్యలమీద పోరాడుచున్నాము. అదనపు శిస్తులను ఆపగలిగాము. రైతాంగహక్కులనుభంగపరచుటకు, రైతులయొక్క, గ్రామములయొక్క మర్యాదలను కూడా పాటించకుండా త్రాగుబోతులను, రౌడీలను గ్రామాలమీదకు ఎగదోసిరి. గ్రామ సముదాయపు భూములను జమీందారుమ్రింగ జూస్తున్నారు. ఇలాంటి సహింపలేని అవమానాలను ఎదుర్కొనుటకు, తమ హక్కులనుకాపాడుకొనుటకు, మంగళాపురం, అచ్చంపాలెం, దాలిపర్రు మొదలగు గ్రామాల రైతాంగం చైతన్యవంతంగా నిలబడ్డారు. అందువల్ల మన సంఘాన్ని, వుద్యమాన్ని నాశనం చేయడానికి మన ఆఫీసుమీద రైతు సంఘ వలంటీర్లమీద, దౌర్జన్యానికి దిగారు.

బుర్రకథ జరుగుతూంటే

చల్లపల్లిలో దివితాలూకా రైతుసంఘ ఆఫీసుఎదుట ది 21-8-45 న "కష్టజీవి" బుర్రకథ ఏర్పాటు చేయబడ్డది. కథ వింటానికి రైతులు, కూలీలు, విద్యార్థులు - అంతాకలసి మొత్తం సుమారు 2000 మంది చుట్టుపట్ల గ్రామాలనుండి వచ్చారు. కథ రాత్రి 9గంటలకు ప్రారంభించబడి, రసవత్తరంగా ఒక గంట జరిగింది. కథకుడు రైతుసమస్యలను కళ్ళకు కట్టినట్లు చిత్రిస్తూ, ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తున్నాడు. కథాసందర్భంలో యువజనసంఘాలు సంక్రాంతిపండుగనాడు దుర్వ్యసనాలకు పోకుండా, యువకులకు ఆటల కార్యక్రమం ఇచ్చినవనీ, త్రాగుడు, జూదం మనకుటుంబాలను నాశనం చేస్తున్నవనీ, యువజనసంఘం యువకుల శారీరక, మానసిక, వైజ్ఞానికాభివృద్ధులకు పాటుబడుచున్నవనీ ఉద్బోధిస్తున్నాడు.

ఇంతలో కథను అల్లరిచేయడానికి ఎస్టేటు తన రౌడీముఠాను ప్రజాసమూహంలోకి పంపింది. వీరు 'త్రాగితే మీకేమీ, జూదమాడితే మీకేమి, మేము త్రాగుతాము; తందనాలాడుతాము. మీరెవరు వద్దనడానికి' అని బూతులు తిడుతూ, ప్రేక్షకులను కొట్టుచూ ముందుకు వచ్చి ప్రదర్శనంవద్ద లైట్లను బ్రద్దలుకొట్టారు. ఈ రౌడీలకు నాయకత్వం వహించిన చల్లపల్లి మునసబు బూతులుతిడుతూ, కామ్రేడ్ నారాయణరావును కొట్టారు. ఆఫీసులోకి జొరబడ్డారు. కథను వింటూన్న ప్రజలు ఈ దౌర్జన్యం - అల్లరి చూచి సహించలేక రౌడీలను ప్రతిఘటించి తగిన శిక్షని బుద్ధిచెప్పి పారద్రోలారు. అంతటితో వీరి దౌర్జన్యం ఆగలేదు. రైతుసంఘం ఆఫీసుమీదకు దాడికి రమ్మనమని యస్టేటు సూపరువైజర్లు, నిఘామాన్లు చల్లపల్లి, వక్కలగడ్డ కూలీపేటలకు వెళ్ళి పిలిచారు. రైతుల ఆఫీసుమీదకు దాడి వెడలడానికి చల్లపల్లి కూలీపేట నిరాకరించింది. జమీందారు బంధువైన నాయుడమ్మ, జనరల్ సూపర్‌వైజర్ కొల్లిపర వెంకటసుబ్బయ్యలు వెంటనే లారీనిండ రాళ్ళు, కర్రలు వేసుకొని వక్కలగడ్డ కమతంలోని పాలేళ్ళను లారీలో ఎక్కించుకొని, నడిరాత్రివేళ ఆఫీసులోనివారు నిద్రించుచుండగా, దాడి నడిపించారు. ఆఫీసు మీద రాళ్ళు రువ్వారు. తగులబెట్టుటకు ప్రయత్నించారు. ఆఫీసువున్న ఇల్లు స్వంతదారైన కామ్రేడ్ చల్లపల్లి నారాయణరావు కాపురంవున్న ఇంటిమీదకూడా పడ్డారు. వెంటనే ఆఫీసులోవున్న రైతుసంఘ సేవకులు, కథ వినుటకు వచ్చి ఆఫీసులో నిద్రించుచున్న రైతులు, ఆత్మరక్షణకు పూనుకొని రైతు వుద్యమానికి చీడపురుగులైన యీ త్రాగుబోతులను, రౌడీలనుపారద్రోలి తమఆఫీసును కాపాడుకొన్నారు. ఈ ముఠా "చల్లపల్లి రాజాగారికిజై" అంటూ పారిపోయారు. ఈ దౌర్జన్యాన్ని గురించి విన్న గ్రామాలనుండి రైతులు మరుసటిదినం వుదయంనుండి ఆఫీసుకువచ్చి రౌడీలు ఆఫీసుమీద విసరిన రాళ్ళ గుట్టలు కళ్ళారాచూచి పరిస్థితులు తెలుసుకు వెళ్ళుచున్నారు.

ఆఫీసుమీదకు దాడివెడలిన యీ రౌడీలు ఎవరు?

1. చల్లపల్లి మునసబు పిచ్చయ్య. ఈయన నిత్యకృత్యం త్రాగుడు. అమాయిక స్త్రీలమీద దౌర్జన్యాలు జరిపి నాలుగు డబ్బులు గుంజుకోవడం. వక్కలగడ్డ గ్రామ సాముదాయిక పాటి స్థలమును ఆక్రమించుకోడానికి జమీందారు తరపున త్రాగుబోతులను తీసికొనివెళ్ళిన రైతాంగ విరోధి. దీనికి ఫలితంగా జమీందారు యీ ప్రబుద్ధుడికి పెంకుటిల్లు కట్టించి ఇచ్చారు. జమీందారు రైతుల మీద జరిపే దౌర్జన్యకాండలకు కుడిభుజంగా వుంటాడు. వీరి చరిత్ర యస్టేటులోని ప్రజలకు తెలుసు.

2. నూతల గంగయ్య. ఇతన్ని జమీందారు వుచితంగా పోషించుచున్నారు. త్రాగుబోతు; రౌడీ ప్రజాసామాన్యంమీద దౌర్జన్యాలు జరపడం ఇతని కార్యక్రమం. వక్కలగడ్డ, మంగళాపురం రైతులమీద జమీందారు చేసిన దాడులలో యితని ప్రముఖపాత్ర.

3. చంద్ర అంజయ్య: మంగళాపురం ఖూనీకేసులో 2 వ ముద్దాయి. త్రాగుబోతు. యువకులకు దుర్వ్యసనాలు అలవాటుచేసి తన వైపుకు త్రిప్పుకొని గ్రామంలో దౌర్జన్యాలు చేయించడానికి ప్రయత్నిస్తుంటాడు. అనేక క్రిమినలు కేసులలో ముద్దాయి. చల్లపల్లి కో-ఆపరేటివుస్టోర్సు పోరాటంలో జమీందారు తరపున తయారయిన నీచుడు. మిగిలిన వారు కూడ వీరి సహచరులే.

నైతికంగా పతనం చెంది, సమాజాని చీడపురుగుల్లాగ ప్రవర్తించుచున్న యిలాంటి రౌడీలను ఎస్టేటుపోషించి, రైతుసంఘ ఆఫీసు మీదకు దాడి పంపుచున్నది. జమీందారీ వ్యతిరేక పోరాటంలో కాకలుతీరిన తాలూకా రైతాంగం యిలాంటి దౌర్జన్యాలను ప్రతిఘటించాలి. ఇందుకు చైతన్యవంతమైన ఐక్యరైతువుద్యమం అవసరం. రైతులందరూ గ్రామగ్రామాన నిరసన సభలుజరిపి, తమ అసమ్మతిని ప్రదర్శించాలి.

ఇట్లు,
దివి తాలూకా రైతుసంఘం

(1వపేజీ తరువాయి)దిగ్భ్రాంతిచెందినమీఅన లేకపోయినా చర్చిల్, ఈడెన్‌లు 'సెబాస్' అని బెవిన్ని అభినందించారు.

కాని నూతన ప్రపంచ నిర్మాణానికి ప్రాతిపదికలుగ టెహరాన్, క్రిమియా సమావేశాల్లో కొన్ని నిర్ణయాలు చేశారు. ఫాసిజాన్ని రూపుమాపి, ప్రజాస్వామ్య స్థాపనకు తగిన ఐక్య కార్యక్రమాన్ని నిర్ణయించడమే ఆరెండు సమావేశాల ఉద్దేశం. ఆఉద్దేశానికి అనిర్ణయాలకు, పూర్తిగాభిన్నమైన విధానాన్ని లేబరు ప్రభుత్వం అవలంబించదలచింది. ఒక దేశంలో ఎన్నికలపై మరోదేశం తనిఖీచేయడము ఆదేశపు స్వాతంత్ర్య హోదాకు, క్రిమియా సూత్రాలకు భంగకరం. అందువల్లనే గ్రీసు ఎన్నికలలో జోక్యం కలిగించుకోడానికి సోవియట్ నిరాకరించింది. "ప్రతి దేశంలోను, ఆదేశంయొక్క క్షేమానికే కాకుండా, విశ్వమానవ కళ్యాణానికి దోహదం చేయగల పరిస్థితులను నెలకొల్పడమే అగ్రరాజ్యాల ప్రధాన బాధ్యత" అని బెవిన్ అన్నాడు. అతను వివరించిన విదేశాంగ విధానం ఈపవిత్ర కర్తవ్యానికిఅనుగుణ్యంగా ఉందో, లేక దానికి భంగకరంగా ఉందో బ్రిటిష్ ప్రజలు నిర్ణయించి, తగుచర్య తీసుకోవాలి.

సుభాష్‌బోసు మరణం

సుభాష్ చంద్రబోసు మరణించారు. ఇది రూఢియైనవార్త కాదని కొందరి అభిప్రాయం.

అక్షరాజ్యాల సహాయం తీసుకొనేటందుకు బోసు ఇండియా విడిచి యితర దేశాలకు వెళ్ళారు. భారత జాతీయోద్యమం అక్షరాజ్యాలకు వ్యతిరేకంగా నిలిచింది. ఫాసిస్టుల సహాయంతో మన దేశానికి స్వాతంత్ర్యం సంపాదించగలమనే భ్రమ బహు కొద్దిమందికి మాత్రమే ఉంది. బోసు చూపిన మార్గమవలంబిస్తే, భారతదేశం బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చేతుల్లోనుంచి జపాన్ సామ్రాజ్యవాదుల చేతుల్లోకి వెళ్ళకమానదని అత్యధిక సంఖ్యాకులు విశ్వసించారు.

బ్రిటిష్ సామ్రాజ్యవాదులు మన దేశంలో అవలంబించిన విధానం ఫలితంగానే బోసువంటివారు బయలుదేరారు. దీనికి తోడు అగస్టు (1942)ఘటనల సందర్భంలో దేశమంతటా చెలరేగిననిర్బంధవిధానం ప్రతి భారతీయుణ్ణి ఆగ్రహావేశునిగాచేసింది. ప్రభుత్వం ప్రజాప్రతినిధులకుఅధికార మీయకుండా బిర్రబిగుసుకొని కూర్చొంది. ఈ విధానంయొక్కఫలితంగా బోసు ఒక దేశభక్తుడనీ, స్వాతంత్ర్యంకోసంఆత్మార్పణ చేసిన వీరయోధుడనీ, చాలమంది రాజకీయ నాయకులు, పత్రికాధిపతులు అభిప్రాయపడుతున్నారు. అతను అవలంబించిన మార్గం వక్రమార్గమేనని కొందరు ప్రకటిస్తున్నప్పటికీ, బోసు దేశభక్తుడేనని చాలమంది అభిప్రాయం.

అయితే, మనం బోసు ఉద్దేశాలకు మాత్రమే ప్రాధాన్యత నిచ్చి, అతడవలంబించిన పాలసీ జపాను అనుకూల పాలసీ అనే విషయాన్ని గుర్తించకపోతే, ఇతర దేశాల్లో మన స్వాతంత్ర్యోద్యమంపట్ల అభిమానం చూపే ప్రజాస్వామ్యశక్తుల సానుభూతిని, వారు మనకిచ్చే గౌరవాన్ని పోగొట్టుకొంటాము. ఇటు మన యువకులు బ్రిటిషు ప్రభుత్వంతో పోటీగా వచ్చే మరొక సామ్రాజ్యవాద ప్రభుత్వంతో చేతులుకలపనిదే మనకు స్వరాజ్యం రాదనుకునేటట్లు చేస్తాం.

సుభాష్‌బోసుతోను, ఫార్వర్డుబ్లాకుతోను మాకు వచ్చిన విభేదాలు రాజకీయ విభేదాలు. మొదటినుంచీ మేమువారితో రాజకీయసాధనాలతోనే పోరాడుతూ వచ్చాం. మామీద వారు ఎంత నీచమైన ప్రచారంచేస్తున్నా, బెంగాలులో కత్తులుకూడా ప్రయోగించి మావాళ్ళను ఐదుగురుని పొడిచి చంపినా, మేము రాజకీయంగానే వారి చర్యల్ని ఎదుర్కొన్నాం.

ఇప్పుడు బోసు అనుచరులందరినీ విడుదల చేయాలని దేశంలో జరుగుతున్న ఆందోళనకు మేముకూడా చేయూతనిస్తాం. వారు తమ పాలసీని ప్రజలయెదుటపెట్టి, ప్రజాభిప్రాయాన్ని తీసుకోవలసిందని కోరుతున్నాం. దేశంలో నేడేర్పడ్డ కొత్తపరిస్థితుల్లో వారెలాంటి కొత్త కార్యక్రమమిస్తారో పరిశీలించి, మేముమా వైఖరిని నిర్ణయించుకుంటాం. గతించిన వాటిని మరచిపోవడానికి మేము సిద్ధంగాఉన్నాం. ఎందువల్లనంటే, దేశంమీద పెత్తనం చేస్తున్నది బ్రిటిష్ సామ్రాజ్యవాదులని స్పష్టంగా మేము గుర్తిస్తున్నాం. ప్రస్తుత పరిస్థితుల్లో దేశానికి, పీడితప్రజలకు, లాభంకలగించే కార్యక్రమాన్ని వారు చేబట్టినట్టయితే, వారిని మేమాహ్వానించుతాము. అలాకాకుండా, మరో సామ్రాజ్యవాద ప్రభుత్వం వైపు సహాయంకొరకు దృష్టులు నిగిడ్చేపాలసీని యికముందుకూడా వారవలంబించినా, లేక దేశభక్తుల్లో దేశభక్తులు కలహించుకునే పంథాను చేబట్టినా, దొంగవ్యాపారస్తుల్ని బలపరచినా, వారిని మేం గట్టిగా ఎదుర్కొంటాం.

— పి. సి. జోషి

కుటిలప్రయత్నాలకు చెంపపెట్టు

రాజమండ్రిలో లింగరాజుగారి భంగపాటు

"కమ్యూనిస్టులు మీ కుటుంబాలను యుద్ధంలోకి వెళ్ళమన్నారు. వారి మాటలు విని మోసపోయి మీరు మీ బిడ్డలను యుద్ధానికి పంపారు. ఆ యుద్ధంలో మీ బంధువులు చాలమంది చచ్చిపోయారు. ఈ విధంగా కమ్యూనిస్టులు మీ కుటుంబాలను నాశనం చేస్తూయున్నారు. కాంగ్రెస్ ఎప్పుడూ యుద్ధాలను ప్రోత్సహించదు. యుద్ధాలకు మీ బిడ్డలను వెళ్ళమనదు. అందరూ సౌఖ్యంగా వుండాలని కోరుచున్నది." అనే మాటలు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అసెంబ్లీ ఉపాధ్యక్షులగు శ్రీ క్రొవ్విడి లింగరాజుగారి నోటివెంబడి వచ్చాయి.

శ్రీ ప్రకాశంగారు ఈనెల 16వ తారీఖున వస్తారని తెలియగానే ఊరేగింపు కొరకు కార్మికులను తీసుకురావాలనే ఉద్దేశంతో, రాజమండ్రి కలపఅడితి కార్మికసంఘ పెద్దలగు శ్రీయాళ్ళ వీరాస్వామి, భవానీగార్ల దగ్గర పలికిన పలుకులివి.

ఉండవల్లి శంకర కోటీశ్వరరావుగారు కర్రలఅడితి షాహుకారుగారు. ఆయన కాంగ్రెస్ అభిమాని. యుద్ధాన్ని సాకుగాపెట్టుకొని కర్రను హెచ్చురేటులకుఅమ్మి, ధనాన్ని ఆర్జించినపెద్దమనిషి. ఆయనవెంటవేసుకొని బయలుదేరారు శ్రీ క్రొవ్విడి లింగరాజుగారు. పైవాక్యాలనే వల్లిస్తూ పాపం పైనాయకులిద్దరూ వారం రోజులు సంఘంచుట్టూ తిరిగారు. ఏ కార్మికుడు కూడ వారి మాటలు వినలేదు; గౌరవించలేదు. దాంతో శ్రీవార్లకు యిద్దరకు చాల కోపం వచ్చింది. కార్మిక నాయకుల యిద్దరిని నిలవేసి పై మాటలు చెప్పారు.

కార్మికుల జవాబు

శ్రీ లింగరాజుగారు పై మాటలను చెప్పగానే కార్మికులు యీ విధంగా అన్నారు: "అయ్యా! మమ్ములను నడుపుచున్నది కమ్యూనిస్టులైన కామ్రేడ్ ప్రభాకరచౌదరి, కామ్రేడ్ బాలాజీదాసుగార్లు. వారు ఎప్పుడూ మా కార్మికుల దగ్గరకువచ్చి మీ కుటుంబాలు యుద్ధానికి వెళ్ళవలసిందని బలవంతం చేయలేదు. మీరు విన్నమాటలు చాల పొరపాటు మాటలు." అని అన్నారు.

అప్పుడు లింగరాజుగారు, "నాయనా! మీకు తెలియదు. వారు కాంగ్రెస్‌ను నాశనం చెయ్యాలని చూస్తూ యున్నారు. మేము జైలులో యుండగా వారు పైకిరావాలని అనుకొన్నారు." అని అన్నారు.

"నిజమే! మేము వ్రాయడం, చదవడం తెలియనివారమే. కాబట్టి అంత పెద్దమాటలు మాకు రావండి. మా చౌదరిగార్కి జ్యోతిష్యం తెల్పునను కొంటాము. అందుచేతనే ప్రతీ వర్కింగ్ కమిటీ మీటింగులోను, జనరల్ బాడీ మీటింగులల్లోను "కాంగ్రెసుపై నిషేధం తొలగించాలి; కాంగ్రెసు నాయకులను విడుదల చెయ్యాలి" అనేవే మొదటి తీర్మానంగా యెల్లప్పుడూ పెట్టుతూ యుండేవారు. దానికి మేము విసుగుకొని ఆయనను కేకలు వేస్తే, మాకు వివరంగా నచ్చచెప్పేవారు. మీలాంటి మనుష్యులు ఉన్నారని ఆయనకు తెలుసునుకాబోలు, వెంటనే ముందుకాళ్ళకు బంధం వేశారు. అయ్యా! పై తీర్మానాన్ని పెడితే కాంగ్రెసును, ఆ నాయకులను దూషించినట్లా, నాశనం చెయ్యాలని చూస్తూ యున్నట్లా? ఈ తీర్మానం నాశనం చేసే తీర్మానమైతే మీరు ఏ తీర్మానాన్ని పెట్టుతారు? కాంగ్రెసువాదులు, నాయకులు విడుదలవకూడదు అనేదాన్ని పెట్టి, జైలులో చచ్చిపొమ్మంటారా?" అనిఅన్నారు కార్మికులు.

ఎర్రజండాపట్ల అచంచల విశ్వాసం

"వీరాస్వామీ! కాంగ్రెసు సుమారు 60సంవత్సరాలనుండి దేశంకొరకుపాటుపడుతుంది. అప్పుడు మీకు సంఘములేదుకదా? మీ సంఘము వచ్చిన తరవాతనే ఎర్రజండావచ్చింది. కాబట్టి కాంగ్రెసును గౌరవించాలి. కాంగ్రెసును గౌరవించడమంటే కాంగ్రెసు నాయకులను గౌరవించడం. అందుచేత మీరందరు ఎర్రజెండాలను వదలి కాంగ్రెస్ జెండాలు పుచ్చుకోండి. కాంగ్రెస్ దేశంకొరకు పాటుబడేది. మీలాంటి బీదవాళ్ళందరు కలిస్తేనే దేశం. మీరున్ను రైతులున్ను కలిసినూటికి 90 మందిఉన్నారు. కాబట్టి మీకొరకు పాటుబడే కాంగ్రెసు పతాకాలను బట్టిరండి. రేపు 16వ తేదీన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులగు శ్రీ టంగుటూరి ప్రకాశంగారు వస్తున్నారు. కాబట్టి కాంగ్రెస్ జెండాలనుబట్టి ఊరేగించుదాము. ఎర్రజెండా పైదేశంనుండి తీసుకొనిరాబడింది." అని శ్రీ క్రొవ్విడివారన్నారు.

"అయ్యా! బేతిన వీరన్నగారు కాంగ్రెస్‌వారు. వారు మా సంఘాన్ని స్థాపించారు. ఇప్పటికీకూడ వారు మాసంఘంలోనేఉన్నారు. వారు ఏనాడైతే కాంగ్రెస్‌లో యుండే మా సంఘాలను స్థాపించారో ఆనాడే సుత్తీ కొడవలి ఉన్న ఎర్రజండాను మాకు చూపించారు. అది మా కార్మికుల జెండా అని అన్నారు. అప్పటినుండి ఆజండానీడనే మేము అనేక విజయాలు సాధించాము. కాబట్టి ఆ జండాయే మాజండా! ఇప్పటి మీ మాటలబట్టి కాంగ్రెసు వారి మాటలు చలిస్తూ యుంటాయని తెలుసుకొన్నాము. ఎర్రజెండా లేకుండా ఊరేగింపుకు రమ్మనంటే మేము రాలేము. మమ్ములను నడుపుచున్న కామ్రేడ్ చౌదరీగారు వచ్చి, "ఈ వూరేగింపుకు ఎర్రజెండా తీసివేయండి" అని అన్నట్లయితే వారికికూడా ఇదే సమాధానం చెప్పుతాము. ఎర్రజెండా తీసుకొని రమ్మంటే1000 కి పైగా వస్తాము." అని కార్మికులు అన్నారు.

తగిన శాస్తి

"భవానీ! నీకు తెలుసా! కమ్యూనిస్టులు గవర్నమెంటు దగ్గర డబ్బుతింటున్నారు. మేమా! అస్తులు అమ్ముకొని తింటున్నాము. కమ్యూనిస్టులకు మాకు ఉండే తేడా అదే!" అని లింగరాజుగారు అనగానే కార్మికుడైన భవానీకి కోపంవచ్చింది. "చాలులెండి! మా చౌదరీగారు ఎప్పుడుచూచినా బట్టలులేక బాధపడుతూ యుంటారు. చినిగిపోయిన గుడ్డలు, మాసిపోయిన జుట్టు. ఎప్పుడూ ఎంతదూరమైనా నడకనే ప్రయాణం. తిండి ఎప్పుడు తింటారో ఎవ్వరికీ తెలియదు. మిమ్ములను చూస్తే-మంచి నీటైన బట్టలు, కార్లమీదేగాని యింక ప్రయాణం మీకులేదు. పెద్దపెద్ద యిళ్ళు, అన్నీ ఉన్నాయి. ఆయనకు పెళ్ళి యింకా కాలేదు. మాకొరకు తల్లిదండ్రులను వదలివేశారు. కమ్యూనిస్టులు గవర్నమెంటు డబ్బు తింటూయుంటే, ఇలా ఎందుకుంటారు చెప్పండి! దీనినిబట్టి నాకు తెలిసేదేమిటంటే-కమ్యూనిస్టులమీద మీరు కోపం పెట్టుకొన్నారని తెలుస్తూయుంది. అయ్యా! తెలియక అడుగుతున్నాను. మీరు జైలుకెళ్ళి 3 సం॥లు అయి, మొన్నమొన్ననే కదా తిరిగి వచ్చారు; మీరు జైలుకు వెళ్ళినప్పుడు మీ స్థితి మాకు తెలుసును. మీదగ్గర ఒక్కదమ్మిడీకూడ లేదని. మీరు విడుదలైన తరవాత మీ దాబా యింటిని యీ కరువు రోజులలో మేడగా మారుస్తున్నారే, ఆడబ్బు ఎక్కడనుంచి వచ్చిందండీ? మీకు పేపరు ఏజన్సీ ఉందని తెలుసును. కరువు రోజులలో మేము కాగితముకొరకు ఎంత ప్రయత్నించామో ఆ దేవుడికెరుక. ఏమి చేస్తాము! బ్లాక్‌మార్కెటులో కాగితాన్ని కొని రశీదుపుస్తకాలు వేయించాము. ఆబ్లాక్‌మార్కెటులో అమ్మినలాభాన్ని మీరు రాగానే పంచిపెట్టారు. ఆ డబ్బువల్లనేకదా మీరు మేడను కట్టించుకున్నారు! ప్రజలకు తిండి, బట్ట, కావలసినఇతరవస్తువులు దొరకనికరువు పరిస్థితులలో బ్లాక్ మార్కెటువల్ల ధనాన్ని ఆర్జించడం దేశభక్తుల లక్షణమా? ఈ విషయం మీరే చెప్పండి!" అని అనేటప్పటికి లింగరాజుగారు మళ్ళీ మాట్లాడలేదు.

ఆంధ్రకేసరి సన్మానకమిటీ

16-8-45 వ తేదీన మాజీ మంత్రి శ్రీ టంగుటూరి ప్రకాశంగారు రాజమండ్రికి వస్తారని తెలియగానే, కార్మికులు వారి కష్టాలను దేశనాయకునకు చెప్పుకొనవచ్చుననే ఆనందముతో మురిసిపోయారు. ప్రతీపత్రికను చూస్తూ సంతోషించారు.

శ్రీ ప్రకాశంపంతులుగారు వస్తూయున్నందుకు వారిని ఆహ్వానించుటకుగాను పట్టణములోఉన్న ప్రముఖులను పిలిచారు. ఆహ్వానసంఘంలో కమ్యూనిస్టులనుచేర్చారు. కామ్రేడ్ దాస్ ఆహ్వాన సంఘంలో ఉన్నారు. ఏవిధంగా కార్యక్రమాన్ని జరపాలో ఆలోచించారు. ఊరేగింపులో ఎర్రజండా ఉండకూడదన్నారుగాని, తర్జన భర్జనల తరువాత సంఘానికి ఒక ఎర్రజండా ఉండవచ్చునన్నారు. ఊరేగింపులో నాలుగు నినాదాలుండాలన్నారు. స్వతంత్ర భారత్‌కీజై! గాంధీజీకీజై! కాంగ్రెసుకీ జై! ఆంధ్రకేసరికి జై! అనేవే. సాయంత్రం బహిరంగ సభలో సన్మానపత్రాలు ఎవ్వరూ చదువకూడదు. ఆహ్వానసంఘమే అన్నిసంఘాల పేర్లతో సన్మానపత్రం ఇస్తుందన్నారు. దీనికికార్మిక సంఘాలు వప్పుకొన్నాయి.

ఆంధ్రకేసరికి ఊరేగింపు

16 వ తేదీ ఉదయాన్నే బజారు వెంబడి బయలుదేరాను. ప్రతి కొట్టుకూ కాంగ్రెసుజండాలు తగిలించబడ్డాయి. ఆశ్చర్యపోయాను! కరువురోజులలో-తిండి, బట్ట, బ్లాక్‌మార్కెట్టురేట్లకే దొరికే రోజులలో, ఈ వర్తకులంతా బ్లాక్‌మార్కెట్టుతో మాకు సంబంధం లేదన్నట్లుగానూ, దేశనాయకుల కండ్లుకప్పి, మేమూ దేశభక్తులమేనని చెప్పజూస్తూ యున్నారా? అని అనిపించింది. ఆంధ్రకేసరి ఎవ్వరికి చెప్పకుండా హఠాత్తుగావస్తే వీరిగుట్టు బయట పడునుకదా అని ఆలోచించినాను. మరునాడే కాంగ్రెసు జండాలను చాలమంది తీసివేశారు. (నాటకంలో తాత్కాలికంగా గెడ్డాలు తగిలించుకొన్న మాదిరిగా). బజారునుండి వంటు వర్కర్సు యూనియన్‌వారు చేమగిరి గట్టులో సన్మానం యిస్తూ ఉన్నారంటే అక్కడకు బయలుదేరాను. అక్కడ ప్రకాశంగారికి ఎర్ర, కాంగ్రెసు జండాలతో సన్మానించారు. ప్రకాశంగారు సన్మానమును తీసికొని, "మేము ఎడ్వయిజరీ ప్రభుత్వాన్ని పోగొట్టి స్థిరమంత్రులమవుతా"మని హామీ యిచ్చారు. కార్మికుల కష్టాల గురించిచెప్పగా, "కొంతకాలం ఓపికపట్టండి", అని చెప్పినందున కార్మికులకు నిరాశకలిగింది.

మరల రాజమండ్రికి వచ్చారు. కార్మికులు సుమారు 3000 మంది ఉంటారు. కాంగ్రెసు పేరుచెప్పే విద్యార్థులైతేనేమి, యువకులైతేనేమి, కాంగ్రెస్ పెద్దలైతేనేమి-సుమారు 100 మంది ఉంటారు. ఊరేగింపుముందు స్టూడెంటు కాంగ్రెసు ఆర్గనైజరు "కమ్యూనిస్టుపార్టీ నశించాలి" అనే నినాదాన్ని లేవదీసేటప్పటికి శ్రీ నౌదు అప్పలస్వామి, సూరి అప్పన్న అనే కార్మికులకు కోపం వచ్చింది. కాని కార్మికులను నడిపే కామ్రేడ్సు చెప్పగానే, ఊరుకొన్నారు. కాంగ్రెసువారు పైనాలుగు నినాదాలే కాకుండా యింకా కొన్ని నినాదాలు యిచ్చారు. కార్మికులు "బ్లాక్‌మార్కెట్ నశించాలి." అనే నినాదాన్నియిచ్చారు. కొన్నిచోట్ల కార్మిక సంఘాలు, వర్తకసంఘాలు శ్రీప్రకాశంగార్కి పువ్వులదండలు వేశారు. ఊరేగింపు చాల జయప్రదంగా జరిగింది.

బహిరంగ సభ

సాయంత్రం ఉపన్యాసము ముందు విద్యార్థి కాంగ్రెస్‌వారు సన్మానపత్రం చదివియిచ్చారు. ఇంకా చాలమంది సన్మానపత్రాలు చదివారు. కమ్యూనిస్టుపార్టీ, కార్మికసంఘాలు ఆహ్వానసంఘ సలహా ప్రకారం నడిచాయి. వ్యతిరేకించలేదు. తరువాత ప్రకాశంగార్కి కానుకలు చెల్లించారు. సుమారు రు. 3700 లు మొత్తం అయింది. తరువాత రెండుగంటలసేపు ప్రకాశంగారు వుపన్యాసాన్ని యిచ్చారు. దానిలో కార్మికులగురించి తలపెట్టలేదు. ఇక్కడఆఉపన్యాసాన్ని వ్రాయదలచుకోలేదు. దినపత్రికలలో వచ్చిందిగా!

మీటింగు అయిన తరువాత నేను ఒక కార్మికుని కలుసుకొని, "మీరు ఎందుకు ఊరేగింపుచేశారు? మీగురించి ప్రకాశంగారు ఏమీ చెప్పలేదే? మీకార్మిక సంఘాలు మొత్తంగా ఎంత విరాళం యిచ్చారు?" అని అడుగగా, అతను యిచ్చిన జవాబు: "షావుకార్లు యిచ్చిన కానుకల మొత్తం చూస్తే మేము యిచ్చిన మొత్తానికి సరిపోదు. మేము 3000 కార్మికులం ఊరేగాం. ఆరోజు మాకూలిపోయింది. కనుక (మిగతా 9 వ పేజీలో)

కార్మికాభిమాని

మద్రాసు ప్రభుత్వం విద్యా నిరోధకపంథా మానాలి!

దేశంలో విద్యాభిలాష ఎన్నోరెట్లు పెరిగింది. స్కూళ్ళు, కాలేజీలు తెరవగనే ముసుపటికన్నా ఎక్కువమంది చేరడానికి వచ్చారు. కాని సీట్లు లేవని మొండిచెయ్యి చూపారు ఆసంస్థల అధికారులు.

ఈవిధంగా మద్రాసురాష్ట్రంలో పదివేల విద్యార్థులకు పైబడి సీట్లు దొరకక, యీ సంవత్సరము చదువులకు తిలోదకాలివ్వ వలసి వచ్చినదని మద్రాసు మేయరు అంచనా వేసినారు. కళాశాలలలో హెచ్చుమంది విద్యార్థులను చేర్చుకొనవలసినదిగా రాష్ట్రమంతటా విద్యార్థులు, తలిదండ్రులు, విద్యావేత్తలు ఆందోళన చేసినారు. ఈ ఆందోళనకు జవాబుగా జూలై 13వ మద్రాసురాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది. అందులోని ప్రధాన భాగములివి:

1. నేడున్న విద్యా సౌకర్యములు చాలు.

2. యూనివర్సిటీ విద్యను యిక ప్రోత్సహించవలసిన అవసరంలేదు. ఇప్పటికి ఉన్నత విద్య గడచిన వారినే దేశం ఉపయోగించుకో లేకుండా ఉంది. కనుక నిరుద్యోగం ప్రబలుతుంది కాబట్టి ఉన్నత విద్యావ్యాప్తి అనవసరం.

3. పారిశ్రామిక, టెక్నలాజికల్ విద్యాభివృద్ధికి విశ్వవిద్యాలయాలే పాటుబడాలి. వీటిలో చేరదలచిన విద్యార్థులకు ప్రస్తుతమున్న సీట్లు చాలునని ప్రభుత్వంవారు అభిప్రాయ పడుచున్నారు.

4. సెకండరీ విద్యావిధానంలో ప్రధానమైన మార్పులు తెచ్చుటకు అంగీకరించడమైనది. దీని ప్రకారం నాల్గవఫారం తర్వాత వృత్తి విద్య, ఉన్నత విద్య అను రెండు భాగముల క్రింద విద్యా విధానమును విభజింప నిర్ణయించిరి.

5. యుద్ధానంతర స్కీములో బాలికల విద్యావ్యాప్తికి, వెనుకబడిన జాతుల అభివృద్ధికి తోడ్పడుచోట్ల మాత్రమే నూతనంగా పాఠశాలలు స్థాపించ నిశ్చయించిరి.

హాస్యాస్పదం

వేలకు వేలమంది విద్యార్థులు సీట్లులేక, నానా బాధలకు లోనవుతుండే, బాధ్యతాయుత ప్రభుత్వమేదయినా 'నిరుద్యోగ' సమస్య అని వంకబెట్టి, విద్యాభివృద్ధిని అడ్డగలదా? ప్రభుత్వ యుద్ధానంతర స్కీములన్నింటిలోను 5-6 సం॥ వయస్సుమండి 13-14 సం॥ వయస్సు వచ్చువరకు 8 సంవత్సరములు నిర్బంధ ప్రాథమిక విద్యను అమలు జరుపవలయునని ప్లానులు వేయబడినాయి. చేరడానికి విద్యార్థులున్నప్పుడు వృత్తివిద్యలను, ఉన్నత విద్యను ప్రోత్సహించలేని ప్రభుత్వం నిర్బంధ ప్రాథమిక విద్యను అమలు జరపెదనని డాకాలామట హాస్యాస్పదము కాదా?

విద్యాభివృద్ధిని అరికట్టుచూ ప్రభుత్వం చెప్పు కుంటి సాకులు పరీక్షించుదాం. విద్యను అరికట్టుటకు వీరు ప్రధానంగా చూపెడుతున్న కారణం నిరుద్యోగ సమస్య తీవ్రం కాకుండా చేయడానికని. నాగరిక ప్రభుత్వ మేదియూ యిట్లు చెప్ప సాహసించదు. ఇండియా ప్రభుత్వమే, నూటికి 8, 9 మంది చదువు కొనిన రోజులలో (1930) నిరుద్యోగ సమస్యను పరిష్కరించుటకని విద్యావిధానములో నూతన నిరోధకములను ఏర్పరచింది. ప్రపంచ మందలి అన్ని దేశములలోను నూటికి నూరు మందిని విద్యావంతులుగా జేయుటకు ఆయా దేశ ప్రభుత్వములు ప్రయత్నించుచున్నాయి. విద్యావంతు లందరికి ఉద్యోగములు చూపు బాధ్యతను వహించినవి. అందుకుగాను పరిశ్రమలను వృద్ధిచేయుచున్నాయి కాని మన దేశంలోనో! నిరుద్యోగం పేరుతో ఉన్న విద్యా సౌకర్యములకే స్వస్తి! అభాగ్య భారత దేశం ఎట్టి దీనావస్థలో ఉందో తెలుపుటకు ఇంత కన్నా వేరే నిదర్శనము యేమి కావలయును! మన ప్రధాన రాజకీయ పక్షములు ఐక్యమై, జాతీయ ప్రభుత్వమును ఏర్పాటు చేయలేక పోవుటచే, సామ్రాజ్యవాదులు తమ ఇష్టాను సారముగ భారత విద్యాభివృద్ధిని అరికట్ట జూచుచున్నారు.

పరిశ్రమల అభివృద్ధి

విద్యాభివృద్ధికి - పారిశ్రామికాభివృద్ధికి యున్న సన్నిహిత సంబంధమును గూర్చి ప్రఖ్యాత విద్యావేత్త, మద్రాసు పచ్చయప్పాస్ కళాశాలప్రిన్సిపాలు బొల్లిన నారాయణస్వామి నాయుడుగారు ఇట్లు చెప్పినారు:-

"పరిశ్రమలను, వాణిజ్య వ్యాపారములను అభివృద్ధిచేసినచో, విద్యనభ్యసించిన వారికందరికి ఉద్యోగములు చూపించుటకు -పూర్తిగా విద్య నభ్యసించని వారికి విద్య గరుపుటకు - నిర్బంధప్రాథమికవిద్యను అమలుపరుచుటకు -సాధ్యపడును. పరిశ్రామిక విధానమునకు విద్యావిధానమునకు ఎంతసన్నిహిత సంబంధమున్నదో అట్లే పారిశ్రామికాభివృద్ధికి, విద్యాభివృద్ధికి అంత సన్నిహిత సంబంధమున్నది-" -(34వ రాష్ట్రవిద్యా మహాసభ అధ్యక్షోపన్యాసమునుండి.) బాధ్యత కలిగిన ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను పరిష్కరించుటకు ఎట్టి మార్గము అవలంబించ వలసిననది పై వాక్యములు స్పష్టం చేస్తాయి. కాని మద్రాసు ప్రభుత్వం ఇందుకు పూర్తిగ వ్యతిరేకమైన మార్గము నవలంబించినది. దీనిని ప్రతివారు ఖండించాల్సియుంది. ప్రభుత్వం తనదృక్పధమును మార్చు కొనువరకు ఆందోళన చేయవలసియుంది.

ప్రతిజాతిలోను జాతీయ వికాసం విస్తరిల్లడంతోపాటు విద్యాభిలాష కూడ పెరుగుతుంది. జాతీయ ప్రభుత్వమైతే, యిట్టి చైతన్యమును అభివృద్ధి చేయుటకు తోడ్పడుతుంది. విద్యాభివృద్ధిని ప్రోత్సహించుతుంది. కాని మద్రాసు ప్రభుత్వం తానొసంగిన విద్యావ్యాప్తిని గురించి ఏమిచెప్పుతుందో చూడండి.

"....ఉన్నత విద్య నేర్చుటవలన తనకు ఏమైనా లాభం ఉంటుందో, ఉండదో ఆలోచించకుండానే, కాలేజీలలో ప్రవేశించే అభిలాష విద్యార్థులలో యుద్ధానికి పూర్వమే యుండెను. అందువల్ల ఫలితం నిరుద్యోగం. నిరాశ"

(16 జూలై ప్రభుత్వ ప్రకటన)

నిరుద్యోగ సమస్య

నిరుద్యోగ సమస్యను పరిష్కరించుట చేతగాక యీ నిరంకుశప్రభుత్వం విద్య నేర్చుకొనుటకు ఉత్సాహము చూపుచున్న వారిని నిందించుచున్నది; వారికి గుడ్డితనము నాపాదించుచున్నది మద్రాసు విశ్వవిద్యాలయంచే యుద్ధానంతర విద్యాసమస్యలపై నివేదికను సమర్పించుటకు నియమింపబడిన కమిటీ ప్రభుత్వంయొక్క యీ దృక్పధాన్ని గురించి యిట్లు ప్రకటించింది:

"....హైస్కూలు విద్యాకాలములో వృత్తి విద్యలు లేకపోవుటచేతను, ఉద్యోగములివ్వడములో ప్రభుత్వం లోపభూయిష్టమైన పద్ధతి నవలంబించుటచేతను, నేడు ఉన్నత విద్యలగరపు కళాశాలలలో విద్యార్థుల ఒత్తిడి హెచ్చుగుచున్నదని యీ కమిటీ అభిప్రాయము. వ్యాపార సంబంధవిద్య, వైదిక సంబంధ విద్యలు మున్నగు యితర కోర్సులను ఏర్పరచకపోవుటచే, యిట్టి ఒత్తిడి ఉన్నత విద్యపై నున్నది. గనుక ప్రభుత్వం నూతన కోర్సులను స్థాపించు బాధ్యతను స్వీకరించవలసి యున్నది.

ఇంతటితో ఆగక, మద్రాసు ప్రభుత్వం ఇంకొకటిగూడ ప్రకటించింది. నేడు రాష్ట్రములో ఉన్న వృత్తివిద్యలను నేర్పు కళాశాలలు సరిపోవునని అభిప్రాయపడుచున్నారట. నేడు ఉన్నవిగాక ఆంధ్రదేశములో యుద్ధానంతర పునర్నిర్మాణముక్రింద వాల్తేరులో ఒక యింజనీరింగు కళాశాల, రాయలసీమ జిల్లాలలో ఒక యింజనీరింగు కళాశాల స్థాపింపనిశ్చయించినట్లు ప్రకటించారు. ఈ ప్రకటన ఏఆంధ్రునీ సంతృప్తి పరచజాలదు. నేడుఉన్న వృత్తివిద్యలను నేర్పు కళాశాలలలో వేలకువేలమంది విద్యార్థులకు సీట్లు దొరుకుటలేదు. వృత్తివిద్యలను చదువవలయుననెడి అభిలాష రోజురోజుకు విద్యార్థులలో ప్రబలుతోంది. వృత్తివిద్య నేర్చుకొనువారందరు ఉద్యోగం కొరకు వెదకులాడుకొన వలసిన పనిలేదు. స్వతంత్ర్య జీవనమును గడుపుకొనగలరు. ఇట్లు వృత్తివిద్యలను నేర్పు కళాశాలల సంఖ్యనుగూడ ప్రభుత్వం హెచ్చుచేయుటలేదు. 3 కోట్ల ఆంధ్ర ప్రజలకు ఒక వైద్యకళాశాల. ఒక వ్యవసాయ కళాశాల, ఒక లా కాలేజీ యున్నవి నేడు; ముందు రెండు యింజనీరింగు కళాశాలను నిర్మించిన చాలునట. వృత్తి విద్యా కళాశాలల సంఖ్య నేటి అవసరములను బట్టి కాదు - ముందు జరుగబోవు పరిశ్రమల పరిశోధనల ఆవశ్యకతనుబట్టి; పైన దెలిపిన వృత్తులుగాక ఇతర వృత్తులకు సంబంధించిన విద్యను గూర్చి తలంచినను, యిపుడున్న ఏర్పాట్లు చాలవని ప్రభుత్వంవారు తలంచుట లేదు" (16 తేదీ జూలై ఆంధ్రపత్రిక ప్రభుత్వ ప్రకటన; 'తాబట్టిన కుందేటికి మూడేకాళ్ళు' న్నట్లు ఈ నిరంకుశ ప్రభుత్వం ఇలాంటి వైఖరి నవలంబిస్తూంది.

సెకండరీ విద్యను రెండు భాగములుగా (వృత్తి విద్య - ఉన్నత విద్య) విభజించవలసిన అవసరమును ప్రభుత్వం నేటికైనను గుర్తించినందుకు సంతోషం. ప్రకటనలో దీనిని గుర్తించుటతో సంతృప్తి నొందక, వెంటనే ఈ పద్ధతిని అమలుపర్చాలి. అందుకవసరమైన వృత్తివిద్యలను నేర్పు కళాశాలల నిర్మాణమునకు పూనుకోవాలి.

స్త్రీ విద్యాభివృద్ధికి, వెనుకబడిన జాతుల అభివృద్ధికి, ప్రభుత్వం నూతన కళాశాలలను నిర్మించనున్నారని ప్రకటించిరి. దీనిని అందరూ ఆహ్వానించుతారు. నేడు ఆంధ్రదేశం మొత్తంలో స్త్రీ కళాశాల ఒకటేయున్నది. ఉన్న కళాశాలలలోనహితం స్త్రీల కవసరమైన గృహనిర్వహణ శాస్త్రమును నేర్పుట లేదు. నూతనంగా కళాశాలలు నిర్మించుటకు ప్రభుత్వం పూనుకోవాలి. కళాశాలలలో గృహనిర్వహణ శాస్త్రమును గ్రూపుగా ఏర్పరచాలి.

వెనుకబడియున్న జాతుల విషయంలో ప్రభుత్వం కళాశాలలను నిర్మించుటకు పూనుకొనుటకు ముందు ఆచరించవలసిన పనులింకా ఉన్నాయి. ఉదాహరణకు నిమ్నజాతులవారి విషయం తీసుకొనిన, అన్ని స్కూళ్ళలోను, కమిటీ స్కూళ్ళతోనహా, ఉచితంగా విద్య నేర్చుకొనుటకు సౌకర్యములు కల్గించవలసియుంది. హాస్టలుసౌకర్యములు హెచ్చు చేయవలసియుంది. వీరి విద్యాభివృద్ధికి ఇంతవరకు ప్రభుత్వం చేసిన పని సముద్రంలో కాకిరెట్టను మించిలేదు.

ప్రభుత్వ కర్తవ్యం

ప్రభుత్వం ఉన్నతవిద్యను నిరోధించే దృక్పధాన్ని మానుకోవాలి. 10 జిల్లాలలో సుమారు 1 కోటి 80 లక్షల జనసంఖ్యగల్గిన ఆంధ్రజిల్లాలలో వున్నతవిద్య నభ్యసించేవారు 10, 11 వేలకు మించి లేరు. రాయలసీమలో కర్నూలు, కడప జిల్లాలకు నేటి వరకు కళాశాలలేలేవు; మిగత జిల్లాలలో కూడ తగినన్ని కళాశాలలులేవు. ఉన్నత విద్యను నేర్పు కళాశాలలను స్థాపించుటకు ముందుకు వచ్చుచున్నవారి నెల్ల ప్రభుత్వం ప్రోత్సహించాలి. కళాశాలలకు గ్రాంటుల నధికం చేయాలి. ఆంధ్ర విశ్వవిద్యాలయమునకు, యితర విశ్వ విద్యాలయములతోపాటు, గ్రాంటు యివ్వాలి. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నూతన కోర్సులు పెట్టుటకు ప్రోత్సాహమివ్వాలి. ప్రభుత్వం వెంటనే కర్నూలు, కడప జిల్లాలలో ఉన్నత విద్యా కళాశాలలను నిర్మించాలి.

వృత్తి విద్యల కళాశాలలు

నేడు ఆంధ్రరాష్ట్రంలోయున్న 4 వృత్తి విద్యల కళాశాలలు ఆంధ్ర ప్రజల అవసరాలను తీర్చలేవు. నూతనంగా మరి రెండు వైద్య కళాశాలలను స్థాపించవలసియుంది. ఒకటి గుంటూరు, రెండవది రాయలసీమ జిల్లాలలోను ఉండాలి. వెంటనే అదనం మూడుఇంజనీరింగు కళాశాలలను స్థాపించాలి. అవి బెజవాడ, వాల్తేరు, అనంతపురంలలో ఉండాలి. నూతనంగా రాయలసీమ జిల్లాలలో ఒకటి. (మిగతా 9 వ పేజీలో)

యస్. వి. నరసయ్య

మద్రాసురాష్ట్ర శాసనసభ ఓటర్లజాబితాల గడువు

భారతదేశంయొక్క రాజ్యాంగవిధానం భవిష్యత్తులో ఎలా ఉండాలి? అనే దానిమీద దేశంలో తర్జన భర్జనలు జరుగుతూన్నవి. రాజ్యాంగ విధానాన్ని తయారుచేసే పద్ధతులను నిర్ణయించేటందుకే, ప్రభుత్వం కేంద్ర, రాష్ట్రశాసనసభలకు ఎన్నికలు జరప నిశ్చయించుకుంది. కనుక ఈఎన్నికలు సామాన్యమైనవికావు. భారతదేశ భవిష్యత్తే వీటి మీద ఆధారపడిఉంది.

కేంద్ర అసెంబ్లీ ఓటర్ల జాబితాలు తయారయినవి. 1945 ఆఖరులో ఎన్నికలుజరుగుతాయి. స్టేటుకౌన్సిలు ఎన్నికలు 1946 మే నెల తర్వాత జరుగుతాయి. రాష్ట్రశాసనసభల ఎన్నికలు గూడ 1946చివరలో జరుగవచ్చును.

మద్రాసు ప్రభుత్వం రాష్ట్రశాసనసభలకు ఓటర్ల జాబితాలనుతయారు చేయడానికి గడువును నిర్ణయిస్తూ ఆగస్టు 23 వ తేదీ పత్రికలలో ప్రకటన ఇచ్చింది.

రాష్ట్ర అసెంబ్లీ

కార్మిక నియోజకవర్గాలను మినహాయించి మిగతా నియోజకవర్గాలకు-

1. చిత్తు జాబితాలు 1946 ఫిబ్రవరి 16 వ తేదీ (శనివారం) లోగా ప్రకటింపబడతాయి.

2. చిత్తుజాబితాలలో చేర్చబడనివోటర్లను చేర్చాలనిగాని, జాబితాలలో ఉన్నపేర్లను కొన్నిటిని అక్రమమని తొలగించాలనిగాని, పిటీషనులు పెట్టుటకు ఆఖరు గడువు 1946 మార్చి 15వ తేదీ (శుక్రవారం)

3. పై పిటీషనులలో ఉన్న పేర్లను ప్రకటించడానికి, వాటినిగూర్చి వాటికి సంబంధించిన వారికి తెలియపరచటానికి, ఆఖరుగడువు 1946 మార్చి 20వ తేదీ (బుధవారం)

4. పై పిటీషనులను గూర్చి విచారణ 1946 మార్చి 27వ తేదీ (బుధవారం)నుండి ప్రారంభమవుతుంది.

కార్మిక నియోజకవర్గాలకు

1, 2, 3 లోని తేదీలే కార్మిక నియోజకవర్గాలకు కూడ వర్తించుతాయి.

పిటీషన్ల విచారణ ప్రారంభం—

(అ) బట్టల మిల్లు కార్మిక సంఘాల నియోజక వర్గంలోని మద్రాసు బట్టలమిల్లు కార్మికుల సంఘానికి మద్రాసులో 1946 మార్చి 27 వ తేదీన (బుధవారం) విచారణ జరుగుతుంది.

(ఆ) రైల్వే కార్మికసంఘాల నియోజక వర్గంలోని యం. యస్, యం. రైల్వే ఎంప్లాయీస్ యూనియన్‌కు (మద్రాసు) 1946 మార్చి 30 వ తేదీన (శనివారం) విచారణ జరుగును. బెంగాలు నాగపూరు రైల్వే ఇండియన్ లేబరు యూనియన్‌కు (వాల్తేరు) ఏప్రిల్ 5 వ తేదీని (శుక్రవారం) జరుగును; సౌత్ ఇండియన్ రైల్వే ఎంప్లాయీస్ అసోసియేషన్‌కు (విల్లుపురం) ఏప్రిల్ 9 వ తేదీన (మంగళవారం) జరుగును. సౌత్ఇండియన్ రైల్వే లేబరు యూనియన్‌కు (గోల్డెన్‌రాక్, తిరుచునాపల్లి) ఏప్రిల్ 12 వ తేదీ (శుక్రవారం) జరుగును.

(ఇ) ఇతరఫ్యాక్టరీలలోని జనరలుకార్మిక నియోజక వర్గాలకు —

మద్రాసు, విశాఖపట్నం, గుంటూరు, (కొల్లిగలు డివిజనును మినహాయించి) కోయంబత్తూరు జిల్లాలలోని ఫ్యాక్టరీలకు 1946 మార్చి 27వ తేదీన (బుధవారం) విచారణ జరుగును. కొల్లిగలు డివిజనుకు మార్చి 30 వ తేదీ (శనివారం) జరుగును. చంగల్పట్టు, తూర్పుగోదావరి, కృష్ణా, మలబారు జిల్లాలకు ఏప్రిల్ 1 వ తేదీన (సోమవారం) జరుగును. పశ్చిమగోదావరి జిల్లాకు ఏప్రిల్ 4వ తేదీన (గురువారం) జరుగును.

మద్రాసు లెజిస్లేటివు కౌన్సిలు

రాష్ట్రఅసెంబ్లీలోని 1, 2, 3, 4 శీర్షికలలో తేదీలు, లెజిస్లేటివు కౌన్సిలుకుగూడ అన్వయించును.

ఇతర విషయాలు

1. తమవోట్లను చేర్చాలనిగాని, అక్రమంగాచేరిన పేర్లను జాబితానుండి తొలగించాలనిగాని, పెట్టేపిటీషన్లకు ఫారాలు ఫీజులేకుండానే ఓటర్ల జాబితాలను తయారుచేసే రిజిస్ట్రేషను ఆఫీసర్లవద్దనుండి సంపాదించవచ్చును. [illegible] నియోజకవర్గానికి సంబంధించినవైతే తాసిల్దారులు, డెప్యూటి తాహశీల్‌దార్ల వద్దనుండి సంపాదించ వచ్చును.

2. ఈపిటీషనులు రిజిస్ట్రేషను ఆఫీసర్లకు స్వయంగాగాని, లేక మరొకరిద్వారాగాని, పోస్టుద్వారాగాని పంపవచ్చును. లేక గ్రామాలలోనివారు తాసిల్దార్లకుగాని, డెప్యూటి తాసిల్దార్లకు గాని పంపవచ్చును.

3. 1946 మార్చి 15వ తేదీ లోపుగా ఉద్యోగులకు చేరిన పిటీషన్లు మాత్రమే అంగీకరించబడును.

4. 1945 అక్టోబరు 31 వ తేదీ నాటికి ప్రభుత్వంచే నిర్ణయింపబడిన ఓటరు అర్హతలు కలిగియున్నవారికే వోట్లు ఉండును.

5. చదువువచ్చినవారు తమ వోట్లు రిజిస్టరు చేయమని 1945 అక్టోబరు 31 వ తేదీలోగానే అప్లికేషన్లు పెట్టుకోవాలి.

6. మద్రాసురాష్ట్ర అసెంబ్లీ వోటర్ల జాబితాలే పంచాయితీబోర్డులు, జిల్లాబోర్డులు, మునిసిపాలిటీలకుకూడ పనికివచ్చును. అందుచే వోటర్లు తమ వోట్లను తాముకోరే గ్రామం, లేక వార్డులలో నమోదుచేయించుకొనవలెను.

7. వోటర్లకు కావలసిన అర్హతలను గూర్చి త్వరలోనే ఫోర్టుసెంటుజార్జి గెజిటులో ప్రకటించబడును.

8. గ్రామకరణం, మునసబులకు వోటర్ల జాబితాలు తయారుచేయమని మద్రాసు ప్రభుత్వము ఆర్డరుపంపింది. గడువు అక్టోబరు 31 వరకు మాత్రమే—2 నెలలు మాత్రమే. సమయము చాల కొద్దిగాఉంది. కనుక వోటర్లు త్వరపడాలి.

మైకావర్కర్సు యూనియన్

మైకా ఎంప్లాయీస్ యూనియన్ (మైకావర్కర్సు యూనియన్) స్థాపించి ఇప్పటికి 5 సంవత్సరాలు అయింది. స్థాపించినది మొదలు కార్మికులను చైతన్యవంతులుగా చేయుటకు, వారి హక్కులను నిలబెట్టుటకు, ప్రతిదినము ఎదుర్కొంటున్న నియ్యాం, కష్టాలు, గుడ్డలు, కిరసిను, జీతం, బట్వాడా సమస్యలను పరిష్కరించుటకు నిరంతరము పాటుబడుతున్నది. మొదటినుంచి అనేక బాలారిష్టములను అతిక్రమించి నేటికి లక్షమంది మైకా కార్మికులకుప్రాతినిధ్యం వహించగల తాహతు సంపాదించింది. కార్మికుల హక్కులకొరకు పోరాడడంలో కొందరు వర్కర్లు యజమానుల ఆగ్రహానికి గురియై నౌకరీలు కూడ పోగొట్టుకున్నారు. ఆయూనియన్ నాయకత్వాన కార్మికులు చైతన్యవంతులౌతున్నారు. కార్మికోద్యమం నానాటికి బలపడుతున్నది. అభివృద్ధి నిరోధక యజమానులు, గుమాస్తాలు జరిపే అన్యాయాలను, దౌర్జన్యాలను యెదుర్కొని కార్మికులకు అండగావుంటున్నది. వీరుకార్మికులచేత వెట్టిచాకిరి చేయించుకోవడం మానుకుంటున్నారు. యజమానుల దయవల్ల జీవిస్తున్నాం అనే పాతభావాలు పోయాయి. కష్టముచేస్తే కూలి ఇస్తున్నారు; యజమానులకు ఎందుకు వెట్టిచాకిరి చేయాలనే భావం కార్మికుల్లో వ్యాపిస్తున్నాది. కార్మికుల పేటల్లో అంటు వ్యాధులు వ్యాపించినపుడు కార్మికుల ఆరోగ్య రక్షణకు, వ్యాధి నివారణకు ఎంతో కృషి చేస్తున్నదిసంఘం. కార్మికపేటల్లో వార్డుకమిటీలుయేర్పరచి, కార్మికులఆరోగ్యవిషయంలో తగు శ్రద్ధతీసుకుంటున్నది. కార్మికులలో తగాదాలు వచ్చినపుడు వాటిని న్యాయముగా పరిష్కరించుటద్వారా కార్మికుల ఐక్యతను పెంపొందించుతూంది

ఈవిధంగా కార్మికులు చైతన్యవంతులు కావడం కొందరు అభివృద్ధి నిరోధక యజమానులకు, గుమాస్తాలకు కన్నుకుట్టింది. కార్మికుల చైతన్యం ఎక్కువయితే తమ ఆటలు సాగవనుకున్నారు. పోటీసంఘం స్థాపించి కార్మికులను శాశ్వతంగా తమకు బానిసలుగా వుంచాలని వీరి తాపత్రయం. కార్మికుల్లో చీలికలుదెచ్చి కార్మిక సంఘాన్ని, కార్మికోద్యమాన్నినాశనం చేయాలని యీ స్వార్థపరుల ఆశయం. కల్లబొల్లి మాటలుచెప్పి, కార్మికులను మోసగించాలని వీరిఆలోచన. ఇట్టిఆశయాలుగల వీరికి కార్మికసంఘంలో పనిచేయడానికి సాధ్యంకాలేదు. తమ ఆటలు నిర్విఘ్నంగా సాగాలంటే తమచెప్పుచేతల్లోవుండేసంఘాన్ని స్థాపించాలని పూనుకున్నారు. స్వంతవ్యాపారము చేసుకునేగుమాస్తాలు, కంపెనీలలో భాగామున్న మేనేజర్లు, యజమానులకు తొత్తులుగా వుండేవారు, కార్మికుల చైతన్యంచూచి సహించని అభివృద్ధి నిరోధకులగు యజమానులు, కార్మికులను హీనాతిహీనంగా చూస్తూ బందబూతులుతిట్టే, మేస్త్రీలు-అంతా ఏకమయారు. ఇక వీరి పద్ధతు లెలాంటివో చూద్దాం, కంపెనీలలో గుమాస్తాలు మేనేజర్లు పూర్తిగా నిర్బంధవిధానం వుపయోగించి సభ్యులుగా చేర్పించారు చేరనివారిని బూతులు తిట్టడం, పనిలోనుంచి తీసివేస్తామని బెదిరించడం. కార్మికులు ఇష్టపడకపోయినప్పటికిని చందాలను వారి బట్వాడాలనుండి పట్టుకున్నారు. కొందరు చేరి ఈ పోటీసంఘానికి కార్యవర్గాన్ని నియమించారు. ఎన్నికలకు వదలితే యీ స్వార్థపరులకు తావు వుండదని వీరిభయం.

వీరి యదార్థస్వరూపాన్ని మొన్న జూలై 15 వ తేదీని జరిగిన ప్రారంభోత్సవం బట్టబయలు చేసింది. పేరేమో కార్మికుల సభ, జరిగిందేమో యజమానుల గురించి; కార్మికుల ప్రసక్తేలేదు మీటింగుకువస్తే ఆరోజు కూలీ యిస్తామని, సభలో కార్మికుల విషయాలు మాట్లాడుతామని, మీటింగుకు రాక తప్పదని బెదరించి మొత్తంమీద 300 మందిని సమీకరించగల్గినారు. సభ్యత్వము చేర్పించడం మొదలు సభకు తీసుకొనివచ్చే వరకు నిర్బంధవిధానం చెలాయించడమే వీరి పద్ధతి. సభలో కార్యదర్శి తన నివేదికలో మైకా వ్యాపారుల వ్యాపారాభివృద్ధిని ఎల్లప్పుడు దృష్టిలో పెట్టుకొని యుండడమే వారి ఆశయమని చెప్పుకున్నారు. తమ ఆశయమును గుర్తించి, నౌకర్లనందరిని తమ సంఘములో చేర్పించమని యజమానులను ప్రార్థేయపడినారు. బెజవాడ రామచంద్రారెడ్డిగారు ప్రారంభోత్సవం చేస్తూ, ఎక్కువ కూలిరేట్లు కోరితే గనులు, కంపెనీలు మూసివేయాల్సివస్తుందని బెదరించారు. తమ కనుసన్నలలో మెలిగే పోటీ సంఘంలో చేరి బలపరచమన్నారు. ఇట్టి అమూల్య సలహా ఇచ్చినందుకు కార్యదర్శి శ్రీ రెడ్డి గారిని మిగుల అభినందించినారు.

కార్మికోద్యమాన్ని చీల్చి, కార్మికవ్యతిరేక కార్యక్రమాన్ని తలపెట్టిన యీ సంఘానికి జమీను రైతుమతా, జాతీయ కార్మికసంఘమని పేరుపెట్టేసింది. బహుశా వీరి దృక్పధంలో జాతీయత అంటే నిరంకుశత్వము, నిర్బంధము కాబోలు! జస్టిసుపార్టీ నాయకుడు ప్రారంభోత్సవం జరిపించినా సరవాలేదు. దాని కార్యక్రమం ప్రజావ్యతిరేకమైనప్పటికిని, పోటీ సంఘం కాబట్టి దానికి జాతీయతను అంటకట్టడం జమీను రైతుమతా సాంప్రదాయమైంది!

కార్మికుల చైతన్యాన్ని వృద్ధిచేయుటకు, కార్మికుల సుఖజీవనమునకు కావలసిన పరిస్థితులు ఏర్పరచుటకు, కార్మికుల హక్కులు నిలబెట్టుటకు, కంకణముకట్టుకున్న మైకావర్కర్సు యూనియన్‌లో విరివిగాసభ్యులుగాచేరాలని కోరుతున్నాము. కార్మికవర్గ విద్రోహుల ఆటలను అరికట్టడానికి ఇదొక్కటే మార్గం.

—ఆర్. భరద్వాజ్

ప్రకాశంపంతులుగా రి దండయాత్రలు

కాశేశ్వరరావుపంతు లుగారి శల్యసారధ్యం

మ కూరి
చంద్ర ఖరరావు

శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారు ఈ నెల 8 వ తేదీనుంచి ఆంధ్రదేశ సంచారం బయలుదేరారు. 8 వ తేదీని ఏలూరు బహిరంగసభలో ప్రకాశంగారి ఉపన్యాసాన్ని 'ప్రజాశక్తి' 15 వ తేదీ సంచికలో చర్చించాను. నాయకుని ఉపన్యాసాలు ఆకుపూపోకహూ అందకుండా ఎలా పరస్పర విరుద్ధంగా వున్నాయో చూపాను. వారు ఒక వైపున ఆగస్టు వుద్యమం తాము ప్రారంభించలేదని ప్రభుత్వంతో చెబుతూ, రెండోవైపున దానిలో చేరనివారిని ద్రోహులనడం, ఎలా సబబుకాదో రుజువుచేశాను.

ప్రకాశం పంతులుగారు ఏలూరునుండి బయలుదేరి విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణాజిల్లాలలో సంచారం ముగించారు. ఆయా ప్రదేశాలలో వారిచ్చిన ఉపన్యాసాలు దినపత్రికలలో ప్రకటించబడ్డాయి. సూనిలేటరులు ప్రతిచోటనుంచి వివరాలతో రిపోర్టులు పంపారు. వారపత్రికలో అవన్నీ ప్రకటించడానికి స్థలం చాలదు. అందుచే ఉపన్యాసాలలోని ముఖ్యాంశాలను మాత్రమే తీసికొని, చర్చించుతాను.

ప్రకాశం పంతులుగారు మూడేండ్ల తరువాత ఆంధ్రదేశసంచారం చేశారు. అందుచే ప్రజలు ఆతురతతో వారి సభలకు వచ్చారు. అనేక ప్రజా సంఘాలు వారినిసన్మానించాయి. విజయనగరం, అనకాపల్లి, రాజమండ్రి, కాకినాడ వగైరా అనేకప్రాంతాలలో కామ్రేడ్స్ కూడ యీసన్మానాలలో తక్కిన కాంగ్రెసు వాదులతోపాటు పాల్గొన్నారు. అలాంటిచోట్ల ప్రజా సామాన్యం ఏమనుకుంటున్నారో అను విషయాన్ని తెలుపడానికి ఉదాహరణగా రాజమండ్రినుంచి వచ్చిన రిపోర్టును యీ పత్రికలోనే 8 వ పేజీలో ప్రకటించాము. దానినిగూర్చి నేను వ్యాఖ్యానం చేయనవుసరంలేదు. విశాల హృదయులైన పాఠకులే నిర్ణయించుకో గలరు.

ఈ వ్యాసంలో ప్రకాశం పంతులుగారు తమ ఉపన్యాసాలలో విసరిన రాజకీయ అపభ్రంశాలను మాత్రమే చర్చించుతాను. వారి సారధిగా వారివెంట తిరిగిన కాశేశ్వరరావు గారు నోటపలికిన నిందలను, అపవాదులను ఎత్తిచూపుతాను.

గాంధీజీ×ప్రకాశంగారు

ప్రకాశం పంతులుగారు అన్ని ఉపన్యాసాలలోనుఒకవిషయంచెప్పారు తాముజైళ్లలో వుండగా హిందూముస్లిమ్ ఐక్యతకోసం, రాజకీయ ప్రతిష్ఠంభనను తొలగించడంకోసం, కృషిచేసినవారిని ద్రోహులని ఆక్షేపించారు. ఉదాహరణకు విశాఖపట్నం బీచ్‌సభలో యిలా అన్నారు :

"జిన్నాతో సంప్రదింపులు జరపాలని కొంతమంది పెద్ద కాంగ్రెసువాదులు కూడ సలహాయిచ్చారు. 3 యేండ్లుగా యీ ప్రచారం జరిగింది. ఇటువంటివారు కుటుంబద్రోహు లన్నమాట. క్రిప్సు ప్రతిపాదనలను ఒప్పుకొనకపోవడం పెద్దపొరపాటు అని కాళ్ళమీద పడ్డారు కొందరు. వీరిని ఏమనాలో తెలియదు ! కాని నాయకులు 3 సంవత్సరములు జైళ్ళలో వుండడంవలన వచ్చిన ఫలితం ఏమిటి ? క్రిప్సు ప్రతిపాదనలకన్న మంచి ప్రతిపాదనలు వచ్చాయి. తప్పకుండ ఈ మార్పులు వస్తాయని నేను ఆశించాను. బయట యింత ద్రోహం జరుగుతున్నా, మొత్తం దేశమంతా ఒకేరకంగా నిలబడినందుకు నేను సంతోషించా. జైళ్ళలో యీ 3 యేండ్లు మేము గట్టిగా నిలబడ్డాము. ఇంగ్లీషువారి మనస్సు యీ 25 యేండ్లలోను మారలేదు. ఈసారి మారిపోయింది."

ప్రకాశం పంతులుగారు ఈ విసుర్లు భులాభాయిదేశాయి, రాజాజీగార్లపై విసిరినవి. దేశాయిగారిని ద్రోహిఅని ఆక్షేపించడం సరిగాదని గాంధీమహాత్ముడు స్పష్టంగా వెల్లడించారు. "గౌరవప్రదంగా భారతదేశ రాజకీయ ప్రతిష్టంభనను పరిష్కరించా లన్నది మాత్రమే భులాభాయి దేశాయిగారి ఉద్దేశం. తద్వారా దేశాయిగారు కాంగ్రెసుకు సహాయపడాలనే ఉద్దేశించారు." (30-7-45 ఆంధ్రపత్రిక) అని గాంధీజీ తేటతెల్లం చేశాక కూడా, ఆక్షేపించినవారిని చీవాట్లు పెట్టాకకూడా ప్రకాశంగారు తిరిగి అదేపాటను పల్లించడంవల్ల లాభమేమిటి ? వినేవారికి అనవసరమైన నింద అనిపించదూ ?

ఇక జిన్నాతో సంప్రదింపులు జరపాలన్న వారిని 'కుటుంబద్రోహులని' రాజగోపాలాచారిపైన, కమ్యూనిస్టులపైన ఒక దండయాత్ర చేశారు ప్రకాశంగారు. ఇదికూడ అర్ధంలేని వాదనే. గాంధీజీయే జిన్నాతో బొంబాయిలో సంప్రదింపులు జరిపారు. తానెల్లప్పుడూ మరల సంప్రదింపులు సాగించడానికి సిద్ధమేనని అనేకసార్లు ప్రకటించారు. కాశ్మీరునుంచి యిచ్చిన స్టేటుమెంటులో కాంగ్రెసు అధ్యక్షుడు అబుల్‌కలాం ఆజాద్‌కూడ యీ విషయం స్పష్టపరచారు. ముస్లిం ప్రజలలో సందేహంను తొలగించడానికి 'విడిపోవుటతో సహా స్వయంనిర్ణయ హక్కును' కాంగ్రెసు గుర్తించవలసి వున్నదని స్పష్టపరచారు. రాబోయే వర్కింగ్‌కమిటీ సమావేశంలో దీనిని చర్చకు తెస్తాననికూడ అధ్యక్షుడు ప్రకటించారు.

అలాంటపుడు జిన్నాతో రాజీపడమన్న వారిని 'కుటుంబద్రోహు'లనడం ఏమి పద్ధతి ప్రకాశంగారూ ? వగుదాట్లుతప్పు ! ఐతే గాంధీజీకూడా కుటుంబద్రోహం చేశాడంటారా ? మీరేమో యిలా తెలిసీ - తెలియని విషయాలను గురించి బుకాయించుతారు. నెత్తిపైకి తెచ్చుకుంటారు. తరువాత మీలాంటివారి స్వయంకృతాపరాధంవల్ల ఆంధ్రులకు నాయకత్వం రాకుండా పోయిందని విచారపడవలసి వస్తుంది.

రాజాజీ విజయధ్వానము

పంతులుగారూ ! మీరేమో పైవిధంగా కండ్లుమూసుకొని బుకాయింపులతో సంతృప్తి పడుతున్నారు. రాజాజీవంటి రాజనీతికోవిదులు తమ పాలసీ నెగ్గిందని రుజువు చేసికొంటున్నారు. ఎంత ధీమాగా చెప్పగలిగారో చూడండి !

"కాంగ్రెసులో చాలమంది నా సాహచరులతో నా తగువు ముగిసిపోయినందున నాకు విజయోత్సవం చేసుకుందామనిపిస్తోంది. సరియైన ఋజువర్తనులు అయిన నా సహచరులంతా 'పోదాం ! ఉద్యోగాలు పుచ్చుకుందాం' అంటున్నారు. ఇదివరకు నా నోటివెంట మాట రావడమే తడవుగా కేంద్రంలో అధికారం లేందే రాష్ట్రాలలో పదవులెందుకు ? అనే వారు. ఇప్పుడు ఒక 'అచ్చ ఋజువర్తనుడు అందాకా ఎందుకు ? ఇప్పుడేవెళ్ళికూర్చుందాం' అంటున్నాడు. 'రాజగోపాలాచారివదలివేసినా నేను ప్రణాళికను వదలను, అని గాంధీజీ విభజన ప్రతిపాదన గురించి చెబుతున్నాడు. నేను వెళ్ళి ఆయనకు కిర్రెక్కించానని మీరెవ్వరూ అనుకోకండి.......నేను జయించాను! నాజెండా ఎగురుతోంది!" అని రాజాజీ ధీమాగా చెప్పగలిగారు.

ఇంతేగాదు. ఆయన దక్షిణభారతదేశానికి మళ్ళీ కాంగ్రెసు నాయకత్వం సంపాదించారు. మీరో ? బుకాయింపుల ప్రవాహంలో యీదులాడుతూ, తెలివితక్కువను బయట పెట్టుకుంటున్నారు. రాజాజీ అనుసరించిన పాలసీ సరియైనదని చరిత్ర రుజువుచేసింది. మీరు పాతతప్పు తెలిసికోలేక, ఇంకాతప్పులు చేస్తూ దిగజారుతున్నారు.

ప్రకాశం పంతులుగారు అనకాపల్లిసభలో ఉపన్యసించుతూ, "జిన్నాగార్ని బెదిరిస్తే, లొంగుతాడు. లొంగిపోతే, తలమీద ఎక్కుతాడు" అని చెప్పారు. అన్ని ఉపన్యాసాలలోనూ నేషనలిస్టు ముస్లింలను గెలిపించాలనీ. జిన్నాకు - ముస్లిం లీగుకూ స్థానం లేకుండా చేయాలనీ చెబుతూ వచ్చారు.

ప్రకాశంగారూ ! మీరిలా ఒకవైపున కలలు గంటూంటే, వాస్తవ ప్రపంచంలో ఏమి జరుగుతూందో చూడండి ! ఢిల్లీ అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ డిప్యూటీనాయకుడు అబ్దుల్ క్వయూంగారూ, లోగడ పంజాబురాష్ట్ర కాంగ్రెసు కమిటీ అధ్యక్షులయిన మాలిక్ లాల్‌ఖాన్‌గారు కాంగ్రెసును వదలివెళ్ళి లీగులో చేరారు. మీరు లీగును దెబ్బకొడదామనుకొంటున్నారు. కాని ప్రఖ్యాత దేశభక్తులైన కాంగ్రెసు ముస్లిములే లీగులో క్రమంగా చేరుతున్నారు. పంజాబురాష్ట్ర కాంగ్రెసు కమిటీ ప్రస్తుత అధ్యక్షుడయిన మియాన్ ఇఫ్తికరుద్దీన్‌గారు, స్వయం నిర్ణయ సూత్రం విషయంలో కాంగ్రెసు అవలంబిస్తున్న వైఖరిపట్ల నిరసన తెలుపుతూ తన పదవికి రాజీనామా నిచ్చారు. ఈ విధంగా ప్రకాశంగారి ఊహలు అర్ధరహితమైనవని చరిత్ర రుజువు చేస్తూంది.

అర్ధంలేని వాదన

ప్రకాశంగారు తమ సంచారంలో నాయకులఅరెస్టులకు అర్డర్లువేసినందుకు వైస్రాయి కౌన్సిలులోని భారతీయులను తిట్టారు. అంతవరకు బాగానేవుంది. కాని ప్రకాశంగారు అంతటితో ఆగలేదు. దేశంలో జరిగిన "నిర్బంధ విధానానికి కారణం వైస్రాయి కాదు. ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్లదే బాధ్యత" అన్నారు విశాఖ సభలో. ఇదేమి సబబు చెప్పండి ? వైస్రాయి సామ్రాజ్య చక్రాన్ని నడిపేవాడు. కౌన్సిలర్లు వైస్రాయి అర్డర్లను అమలుజరిపే స్వార్ధ పరులు. ఇందులో వైస్రాయి మెతుగెలా అయ్యారు ?

ప్రకాశంగారు అన్ని సభలలోను ఒక వాదన తెచ్చారు. "ఇది ప్రజాయుద్ధమని గోల చేసేవారిలో చాలా పక్షాలున్నాయి. కాంగ్రెసువారు జపాను ఏజంట్లు, వాళ్ళను వదలవద్దు బాబో అనేవారు కొందరు. ప్రభుత్వంచే ధన సహాయం పొందుతూ ప్రజాయుద్ధం అని ప్రచారం చేసేవారు. కాంగ్రెసువారిని విడుదల చేయండి అని నినాదాలిస్తూ, లోపల యెంతమాత్రం యిష్టంలేక నాయకుల విడుదల జరుగకుండా ప్రభుత్వంతో లాలూచీపడ్డ వారు మరికొందరు." అన్నారు, రాజమండ్రి ఉపన్యాసంలో. (21-8-45 ఆంధ్రప్రభ)

ఈవాదనద్వారా ప్రకాశంగారు రాయిస్టులను - కమ్యూనిస్టులను కలగాపులగంచేసి, ప్రజలను భ్రమపరచ చూస్తున్నారు. ప్రభుత్వ దబ్బులన్నవారిని, కాంగ్రెసువాదుల విడుదలను వ్యతిరేకించినవారిని ప్రకాశంగారు ఆక్షేపించడం సరిగానేవుంది. కాని దానితోపాటు విడుదల చేయాలని నినాదాలిచ్చినవారినికూడ "లోపల యిష్టంలేక నాయకుల విడుదల జరుగకుండా ప్రభుత్వంతో లాలూచీపడ్డారనడం" సబబుకాదు.

ఈమాటలద్వారా అనవసరంగా కమ్యూనిస్టులను దెబ్బకొట్టామని ప్రకాశంగారు మురియవచ్చు. కాని వాస్తవం ఏమిటి ? ఆకస్మికంగా ప్రభుత్వంచే అరెస్టుకాబడిన నాయకుల విడుదలకొరకు కమ్యూనిస్టులు ఆందోళన చేశారు. ప్రభుత్వ నిర్బంధ చర్యలను ఎదుర్కొంటూ, ఆంధ్రదేశంలో దాదాపు 400 మందిపార్టీసభ్యులు జైళ్ళకువెళ్లారు. ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా విమర్శించినందుకు 'ప్రజాశక్తి'కి అనేక వార్నింగులువచ్చాయి. అందుచేత గత మూడేండ్ల ఆంధ్రరాజకీయ జీవితాన్ని గమనించిన సహృదయులెవరూ ప్రకాశంగారి బుకాయింపులకు మోసపోరు. కేవలం ప్రకాశంగారి అక్కసుమాత్రం బయట పడింది !

నిష్పాక్షిక కమిటీయట ?

ప్రకాశంగారు విశాఖసభలో యిలా చెప్పారు : "పటేలుగారు, 'మీ రాష్ట్రంలో ఎక్కువ తగాదాలు వస్తున్నాయి. కమ్యూనిస్టుల విషయమై రిపోర్టులు పంపండ'న్నారు. ఏలూరులో ఒక నిష్పాక్షిక కమిటీని ఏర్పరచా. ఆకమిటీ రాష్ట్రమంతటా తిరిగి నివేదిక తయారుచేస్తుంది." ఇంకా తాము ఏలూరులో కమ్యూనిస్టులచే తలలు పగులగొట్టించుకున్నవారిని చూచి వచ్చామనికూడ ప్రకాశంగారు చెబుతున్నారు.

ఏలూరు కాంగ్రెసు అసెంబ్లీవారు దొంగ మార్కెటుదార్లను, తాగుబోతులను, కమ్యూనిస్టులపైకి పురికొల్పారు. అవినీతి నాపాదించి, అపనిందలువేసే 'వెంగమ్మ' నాటక ప్రదర్శనాన్ని ప్రోత్సహించారు. కామ్రేడ్ అకుల మద్దారావుపైకి దౌర్జన్యానికి పంపారు. అందుపై దెబ్బలాట జరిగింది. ఈ తతంగమంతా జరిపిన కాంగ్రెసు అసెంబ్లీ ముఠావారు ఒకపార్టీ అవుతారు. అంతేగాని నిష్పాక్షికులు ఎలా అవుతారు ?

కాని ప్రకాశంగారు ఒక పార్టీకి చెందిన బాపినీడు, పేర్రాజులాంటి వారిని విచారణ కమిటీలో వేశారు. న్యాయశాస్త్రం తెలిసిన ఏపెద్దమనిషిని అడిగినా, ఇది సబబు కాదంటారు. ఐతేయేం ! సబబు, బేసబబు సంగతి దేవుడెరుక ! ప్రకాశంగారుమాత్రం తాము నిష్పాక్షిక కమిటీని వేశామని రాష్ట్రమంతటా చాటుతున్నారు !

కామ్రేడ్ గారపాటి సత్యనారాయణ కలుసుకొన్నప్పుడు ప్రకాశంగారికి యీ విషయాన్ని తెలియజేశారు. ఒక పార్టీవారిని వేయడం న్యాయం కాదన్నారు. "మీరు ముందుగానే కమ్యూనిస్టులు కొట్టారని జడ్జిమెంటు చెప్పారు. ముందుగానే ఒక నిర్ణయానికి వచ్చినవారికి విచారించే అధికారం లేదు," అని వాదించారు. దీనికి ప్రకాశంగారు తెల్లబోయి, సమాధానం చెప్పలేకపోయారు. "ఐతే లా పాయింటుతెచ్చావు"అని నిరుత్తరులయ్యారు. కాని తరువాత ఉపన్యాసాలలో కూడ 'నిష్పాక్షిక కమిటీ' అంటూ ప్రచారం చేయడం ప్రకాశం పంతులుగారి న్యాయదృష్టికే అప్రతిష్ఠ తెస్తుంది. ఇపుడైనా పెనుదిరిగి ఆలోచించుకోవడం మంచిది. సత్యం తెలిసికోవాలనే ఆతురతే ప్రకాశంగారికుంటే కమ్యూనిస్టునాయకులు, కాంగ్రెసునాయకులు, అంగీకరించిన నిష్పాక్షిక కమిటీ విచారణ జరిపే ఏర్పాట్లు గావించాలి. లేనిచో నిష్పాక్షిక విచారణ అని ప్రకాశంగారు చేసే ప్రచారమంతా వట్టి బుకాయింపు మాత్రమే !

ప్రకాశంగారి కమ్యూనిజం

"కారల్ మార్క్సు కమ్యూనిస్టు సిద్ధాంతాలను నేను చదివా. గాంధీగారిలాగే నానాకష్టాలనుభవించాడు మార్క్సు. గొప్పత్యాగి. నిరాడంబర జీవి. ఆయన కాంపిటీషను, ప్రాఫిటీరింగు పోతేగాని శాశ్వతశాంతి ఉండదన్నారు. అవి పావనసిద్ధాంతాలు. మార్క్సిజం గొప్ప సైన్సు" అని ప్రకాశంగారు విశాఖ సభలో చెప్పారు.

ఇల్లాగే అన్ని సభలలోను తనకూ కమ్యూనిజం యిష్టమేనని చెప్పుకున్నారు. రాజమండ్రి ఉపన్యాసంలో, "కమ్యూనిజం విషయంలో నాభావాలు కూడా మీకు చెప్పాలి. ఆల్ ఇండియా ప్లానింగ్‌కమిటీలో నేనుకూడ సభ్యుడను. రష్యన్ కమ్యూనిజం మన కాన్‌స్టిట్యూషన్‌లో పెట్టవచ్చా అని నెహ్రూ అడిగినారు. మన దేశంలోని గ్రామపొలిమేరలనుండి దాటిపోనవసరం లేదని చెప్పా. రష్యానుంచి తీసుకురానవసరం లేదన్నా. మన దేశంలో పూర్వీకులు కమ్యూనిస్టు సిద్ధాంతాలమీదనే గ్రామ నిర్మాణం చేశారు. అందరకు సమాన హక్కులతోనే కట్టబడ్డాయి," అని అన్నారు.

ప్రాచీన భారతదేశంలో వృత్తినిబట్టి వర్ణ విభజన వుండేది. అప్పుడు వ్యవసాయం, చేతివృత్తులే జీవనోపాధులు. కాని అప్పటి గ్రామాలలో పైవర్ణాలవారు క్రిందివర్ణాలవారిని పీడించేవారు. దోచుకునేవారు. శూద్రులని, చండాలురని, అంటరానివారని, వారికి పేర్లు పెట్టారు. దానినే గ్రామ కమ్యూనిజం అని ప్రకాశంగారు అంటున్నారా ? బాబూ ! అలాంటి పద్ధతి ఆంధ్రప్రజలకు వద్దు! యంత్ర పరిశ్రమలు, విద్యుచ్ఛక్తి, మానవుల శ్రమను తగ్గించడానికి ఉపయోగపడతాయి. పెట్టుబడిదారుల దోపిడీ లేకుండాచేస్తే, యంత్రపరిశ్రమలద్వారా ప్రజలు ధనధాన్య సంపదలతో తులతూగుతారు. అలాంటి కమ్యూనిజం, ప్రజారాజ్యం కావాలి తెలుగు ప్రజలకు. అంతేగాని, వేలయేండ్లు వెనక్కి తీసుకుపోయే ప్రకాశంగారి "గ్రామ కమ్యూనిజం"గాని, కాశేశ్వరరావుగారి 'ఉపనిషత్తుల రాజ్యం'గాని వద్దు! ముమ్మాటికి వద్దు !!

కమ్యూనిస్టులు రష్యన్ పద్ధతులను అనుకరించుతున్నారనీ, అవి మన దేశానికి పనికి రావనీ, ప్రకాశంగారు అన్ని సభలలోను ఒక వైపున హెచ్చరించారు. ఈవిధంకమ్యూనిస్టు వ్యతిరేకులంతా పల్లించే పాఠమే! కాబట్టిదానికి ప్రత్యేకంగా సమాధాన మివ్వనక్కర లేదు.

రెండోవైపున ప్రకాశంగారు యింకో కొత్తవిషయం పరిశోధనచేసి కనుగొన్నారు. అదేమిటో వినండి :

"భారతదేశంలోనికమ్యూనిస్టులకూ మాకూ ఏమీ సంబంధంలేదనీ, భారతదేశంలోని కమ్యూనిస్టులు ప్రభుత్వానికి సాయంచేసేవారు మాత్రమే అనీ ఈమధ్య ఒక రష్యావాని వ్రాశాడు. ఆ రికార్డు అంతా నాదగ్గరవుంది. ఈ విషయం ఉత్తరహిందూస్థానంలోని పత్రికలు కొన్ని ప్రకటించినవి. కాని మన రాష్ట్రంలో పత్రికలు ప్రకటించలేదు," (21-8-45 ఆంధ్రపత్రిక) అని ప్రకాశం పంతులుగారు రాజమండ్రి సభలో సెలవిచ్చారు.

ఒకవైపున మాస్కో, స్టాలిన్ ప్రజా యుద్ధమన్నారు కాబట్టి వీళ్లూ తమ పాలసీని మార్చారని కమ్యూనిస్టులపై ప్రకాశంగారు ఆరోపణలు చేస్తున్నారు. రష్యన్ కమ్యూనిజం భారతదేశానికి సరిపోదంటున్నారు. రెండోవైపున భారత కమ్యూనిస్టులతో మాకేమీ సంబంధంలేదని రష్యన్లే వ్రాశారని చెబుతున్నారు. పాలకొల్లు సభలో స్టాలినే యిలా చెప్పాడనికూడ బుకాయించారట. ఇందులో ఏదినిజం బాబూ ! ప్రకాశంగారూ, సెలవిస్తారా ?

ఏమైనా, భారతకమ్యూనిస్టుపార్టీ పాలసీ రష్యన్లుగాని, స్టాలినుగాని చెప్పడంవల్ల నిర్ణయించబడడంలేదు. భారతదేశ పరిస్థితులను బట్టి, స్వాతంత్ర్యోద్యమ స్థాయినిబట్టి, ప్రజా చైతన్యాన్నిబట్టి, భారత కమ్యూనిస్టుపార్టీ పాలసీ నిర్ణయించబడుతూంది. అందుచే పై ఆరోపణలకు సమాధానం యివ్వనక్కరలేదు. ప్రకాశంగారి వంటి పెద్దలు పరస్పర విరుద్ధమైన ఆరోపణలు ఎలాచేస్తున్నారో పాఠకులు గమనించితే చాలు ! రెండు ఆరోపణలూ అబద్ధాలే కాబట్టి ఒకదానినొకటి రద్దు చేస్తున్నాయి.

ప్రకాశంగారి అహింస

ప్రకాశం పంతులుగారు యింకా ఎంత దిగజారిపోయారో చూడండి ! రాజమండ్రి సభలో, వారు "సత్య అహింసలతో కూడుకున్నారు కనుక ఎన్ని కొట్లైనా పూడుకుంటున్నారు. అహింసా విధానం బ్రిటిష్ గవర్నమెంటుతో మాత్రమే" అన్నారు. గుడివాడ సభలో కాంగ్రెసు వాదులను హెచ్చరించుతూ, "ఆత్మరక్షణ కొరకు ఏమైనా చేయవచ్చును. చివరకు ఖూనీచేసినా నేరములేదు. ఏ తలం పగులగొడుతూంటే అహింసఅంటూ కూర్చుండం పొరపాటు. ఆత్మరక్షణ చేసుకోడంమాని, అహింసను అపార్ధం చేసుకోకండి !" అని చెప్పారు.

ప్రకాశంగారూ ! మొదటి విషయం: మీరు బ్రిటిషు ప్రభుత్వం మీద మాత్రమే అహింసా వ్రతం. కమ్యూనిస్టులపైన ఏంచేసినా నేరం కాననడం మొదటి పొరపాటు.

రెండో విషయం : కాంగ్రెసు అసెంబ్లీ ఛత్రచ్ఛాయ క్రిందకు చేరుతున్న దొంగ వ్యాపారులు, రౌడీలు ఎన్నడూ అహింసావాదులు కారు. కరువుబాధకు లోనయిన ప్రజలను అవకాశం దొరికిందని దోచుకోడం, వారి పొట్టగొట్టి దొంగమార్కెటులో విపరీత ధరలకు అమ్ముకోడం ఏమి అహింసండి ! రౌడీలకు కల్లుముంతలు పోయించి, కమ్యూనిస్టులపైకి దాడికి పంపడం (ఏలూరులో అలా చేశారు. రహస్య విచారణ చేయండి మీకే తెలుస్తుంది) ఏమి అహింస ? కమ్యూనిస్టులు తమపైకి వచ్చిన దుండగీడులను ఎదిరించారు. బుద్ధి చెప్పారు. పారిపోయాక మీ శిష్యులు తమకు అహింస అడ్డువచ్చిందంటున్నారు. మీరు వారికి తాళం వేస్తున్నారు!

పోనీ ప్రకాశంగారూ మీరే చెప్పండి! దొంగవ్యాపారం అహింసయా ? ప్రజాసేవ చేస్తున్న సోదరీమణులను నిందించడం అహింసయా ? లేక కమ్యూనిస్టు ఆఫీసులపై దాడి చేయడం (గుంటూరు, తెనాలి, బెజవాడ, ఏలూరులలో అలాచేశారు) అహింసయా ? నీచాతినీచమైన వెంగమ్మనాటకం ఆడించడం అహింసయా ? ఏమండీ ! పంతులుగారూ, మీ శిష్యులు చేసే యీ అవినీతిపనులను ముందు అపుచేయడం అవసరం కదా ! ఆవిషయమై ఆలోచించరేమండీ ?

శల్య సారధ్యం

ప్రకాశం పంతులుగారి దండయాత్రలకు కాశేశ్వరరావు పంతులుగారి సారధ్యం! వీరు కూడా చాలా సభలలో మాట్లాడారు. వారి సుభాషితాలను కొన్ని మచ్చుకు ఉదహరించుతాను.

11-8-45 విశాఖ బీచిలో జరిగిన సభలో కాశేశ్వరరావు పంతులుగారు, "నాలో పరమాత్మ వున్నాడు. అని ఉపనిషత్తులు చెబుతున్నాయి. నాలో ఈశ్వరవాణి గాంధీగారిని అనుసరించమని చెప్పుతోంది." అని చెప్పుకున్నారు.

ఆగస్టు 9 వ తేదీ విజయనగరంలో విద్యార్థి కాంగ్రెసు కార్యాలయం తెరుస్తూ కాశేశ్వరరావుగారు యిలా సెలవిచ్చారు: "చదువుకున్నవారు యిటు కష్టపడి కూలి, వడ్రంగం మొదలగు పనులు చేయలేరు, రెండోవైపున గుమాస్తా కావడానికి కూడా రికమెండేషన్ కావాలి. ఈస్థితిలో ఆడవాళ్ల కూడా మనకి కాంపిటీషన్‌గా వస్తున్నారు. ఈ ఆడవాళ్ళు చదువుకోవడంవల్ల రెండు సమస్యలు బయలుదేరాయి. వీళ్ళ ఆరోగ్యాలు క్షీణించి తల్లుల్లాగ వుండటం; ఒకటి రెండు కాన్పులకే ముసలివాళ్ళయి పోవడం సంభవిస్తోంది. రెండోది వీళ్ళకి పెళ్ళి అవడం ఒక సమస్యగా పరిణమిస్తోంది. ఈ ఆడవాళ్ళు బి. ఏ. ప్యాసయితే, స్కూల్‌ఫైనల్ పెళ్ళికొడుకులు పనికిరారు. వీళ్ళకు కావలసిన పెద్దపెళ్ళికొడుకులు దొరకరు. వీళ్ళకి తమ వయస్సరికి 25 సంలు రావడం, ఎవ్వరూ పెళ్ళి చేసుకోకపోవడం! వీళ్ళకు పెళ్ళికావడమే ఒక సమస్యగా పరిణమిస్తోంది. అనేకమంది ఆడవాళ్ళు, 'ఏమండీ ! మాకు 25-30 యేళ్లు వచ్చాయి. పెళ్ళి కావడంలేదు' అని అంటున్నారు"

మన ఖర్మం కాలితే, 20 వ శతాబ్దంలో కూడ స్త్రీ విద్య పనికిరాదనే మహానుభావులున్నారు. కాశేశ్వర్రావుగారి ఈ మాటలను నాగరికులు ఎవరూ హర్షించరు. మన ఉద్యోగాలకు పోటీగా వస్తారేమోనని, వారికి పెళ్లిళ్లు కావేమో అని, సోదరీమణులు చదువరాదని సూచిస్తామా ? ఎంతఘోరం !

ఆ ఉపన్యాసంలోనిదే యింకో సుభాషితం "కమ్యూనిస్టులు ప్రతి విషయంలోనూ రష్యా అనుకరణే. తమ దేశపు నాయకులను స్మరించరు. ఆదర్శస్త్రీలు సీత, ఝాన్సీ వీరికి అక్కర్లేదు. వీరికి టాన్యాలు కావాలి. మా జిల్లాలో కమ్యూనిస్టు దంపతులు తమ బిడ్డకు "టాన్యా" అని పేరు పెట్టుకున్నారు. చూడండి వీళ్ళ అనుకరణ !" అని కాశేశ్వర్రావుగారు సెలవిచ్చారు.

దక్షిణాఫ్రికాలో మహాత్మాగాంధీ ఒక ఆశ్రమం స్థాపించి, దానికి "టాల్‌స్టాయి ఫారమ్" అని పేరు బెట్టారు. టాల్‌స్టాయి రష్యన్ వేదాంతి, రచయిత సుమా! జాతీయ మహాసభ పేరు 'కాంగ్రెసు' యింగ్లీషుమాట, ఇది కూడ అమెరికన్ కాంగ్రెసు అనుకరణే సుమండీ ! వీటిపై వ్యాఖ్యానం అవసరం లేదు. నాగరికులు, సహృదయులు అయిన పాఠకులే నిర్ణయించగలరు.

20 వ తేదీ గుడివాడలో కాశేశ్వరరావు పంతులుగారు యిలా సెలవిచ్చారు: "మా ప్రభుత్వములో కమ్యూనిస్టులు యిలా ప్రవర్తించితే, క్రిమినల్సుగా ట్రీట్ చేస్తాము. కొన్నాళ్ళు తిరిగి చూతాము. వారిని రాజకీయ ఖైదీలుగా పరిగణించము" అని వక్కాణించారు. కాని కాశేశ్వరరావు పంతులుగారూ, ఒకచిక్కుందిగా ! మళ్లీ ప్రజల వద్దకు ఓట్లకోసం వెళ్ళవలసి వస్తుందిగా ?

21-8-45 వ తేదీ పిన్నన్నపేట సభలో కాశేశ్వరరావుగారి సుభాషితాలు:

"ప్రకాశంగారూ, నేనూ గాంధిగారి శిష్యులము. గాంధీగారి సిద్ధాంతము సత్యము, అహింస, నిర్మాణ కార్యక్రమం, ఖద్దరు. గాంధీగారి సిద్ధాంతము ఏమిటంటే మనకు యంత్రపరిశ్రమలు పనికిరావు................ మనకు కావలసింది ఒకే నాయకత్వం. ఏకైక జెండా ! ఇతరం పనికిరావు. ఇప్పటికి నేను ఆరుసార్లు జైళ్ళకు వెళ్ళినాను. కొన్నాళ్ళు పోలీసువాళ్ళమీద అధికారం చేసినాను. కొద్దిరోజులలో మేమంతా అధికారంలోకి వస్తాము. ఈ సారి రాజగోపాలాచారి ప్రధానమంత్రి కాదు. మనకు ప్రధానమంత్రి కాబోయేది యీ ప్రకాశం పంతులుగారే."

ఈ మాట లన్నింటిని కాశేశ్వర్రావుగారి నోటినుండి లోని ఈశ్వరవాణియే పలికించినది కాబోలు ! మధ్య నా వ్యాఖ్యానమెందుకు ? ఏమి జరుగుతుందో చరిత్రే నిర్ణయించుతుంది ! చదువరులే తీర్పుచెబుతారు !!

సంఘ విచ్ఛిన్నకులకు చేనేతకార్మికుల చెంపపెట్టు

"ఏమండీ! ప్రగడ కోటయ్య చేనేతసంఘాల నాయకుడనని చెప్పుకుంటాడే. మరి మనసభకు నిలుస్తే రాకుండా, ఫర్కాసంఘ సభకు వెళ్ళి, వాళ్ళకు మద్దతు నిస్తున్నాడేం?" - ప్రగడ కోటయ్యగారి వింతప్రవర్తనను చూచి ఆశ్చర్యపోయిన ఒక చేనేత కార్మికుడు వేసిన ప్రశ్న అది.

చావల్లతాలూకా చేనేత కార్మిక తృతీయ మహాసభ జరుపుతాం - పతాకోత్సవం జరపడానికి రండని కోటయ్యగారిని పిలిచారు. కామ్రేడ్ పుత్సం సత్యనారాయణను ప్రారంభకులుగా నిర్ణయించారు కాబట్టిరానన్నాడాయన. అంతటితో ఆగలేదు. సభా ప్రదేశమయిన పందిళ్ళపల్లి వెళ్ళి ఆహ్వానసంఘం వారిమీద ఒత్తిడి తెచ్చాడు. ఒక మాస్టరు వీవరును పట్టుకొని, ఆయనచేత ఒక అసహ్యకరమైన కరపత్రం వేయించాడు. ఇంకా చెలరేగి వర్తకులతో చేతులు కలిపాడు. మహాసభకు నాలుగురోజులు ముందుగా వర్తక సంఘ సభను జరిపించాడు. ఆసభావేదిక మీది కమ్యూనిస్టులపైని, వారిపట్ల విశ్వాసం గలవారిపైని తనకున్న అక్కసంతా వెళ్ళగక్కాడు. "కంట్రోలు వస్తే, దాన్ని భగ్నం చేయడానికి ఒక నెలరోజులు సమ్మెచేయడానికి కూడా సిద్ధపడమని" రెచ్చగొట్టజూచాడు. అంతకు కొన్నాళ్ళ ముందే ఈయన గురువు ఆచార్యరంగా పేరాలలో మాట్లాడుతూ, "అవసరమైతే 3 నెలల సమ్మె చేయాలి" న్నారు.

చావల్ల తాలూకాలో 7300మగ్గాలున్నాయి. నూలు రేషనింగుకు పూర్వం నూలుదొరక్క అక్కడి కార్మికులు నానాబాధలుపడ్డారు. తాలూకా చేనేతసంఘం 2 వేల కార్మికులతో రెండు "నూలుకరువు యాత్రలు" కూడా నడిపింది. కార్మికులు ఒక 'ఆకలియాత్ర' కూడా నడిపారు. కార్మికులీ అవస్థలుపడుతున్న రోజుల్లో ప్రగడ కోటయ్య, అతని ముఠా ఎక్కడా కనబడనైనా కనబడలేదు. కార్మికుల ఆందోళనఫలితంగా అధికారులు నూలు రేషనింగు అమలుజరుప నిశ్చయించారు. అందుకు మగ్గాలలెక్కలను తయారుచేయవలసిందని జిల్లాకంట్రోల్ ఆఫీసరు కోరాడు. అప్పుడు కనబడ్డారు కోటయ్య ప్రభృతులు. రేషన్ కార్డులను తాలూకా సంఘానికివ్వకుండా నూలువర్తకులద్వారా పంపిణీ చేయించారు. కార్డు ఒకటికి 0-4-0చొ॥ గుంజారు. ఎందుకంటే ఆర్గనైజర్లను నియమిస్తామన్నారు. కాని ఆడబ్బంతా రంగాముఠా సాగిస్తున్న కమ్యూనిస్టు వ్యతిరేకప్రచారానికే వినియోగమవుతుంది. పైగా 4 నెలల నుంచి నూలుసప్లయి సరిగా సాగడంలేదు.

ఈ కష్టనష్టాలన్నిటిని చర్చించుకోడానికి తాలూకా సభ జరుపుకుందామంటే దానిని విచ్ఛిన్నం చేయడానికి కుట్రలు సాగించాడు కోటయ్య. పైమహాసభ ప్రచారంకోసం వెళ్ళిన దళాలపై దౌర్జన్యాలు కూడా చేయించాడు. కాని ఆ ఆటలు సాగలేదు. కార్మికులు సభ జరుపుకున్నారు — జయప్రదంగా జరుపుకున్నారు. జూలై 29 నాటికి వివిధగ్రామాల నుండి 80 మంది ప్రతినిధులు పందిళ్ళపల్లి చేరారు. శ్రీ పట్టాభాస్కరరావుగారి అధ్యక్షతను సభ ప్రారంభమయింది. ప్రతినిధుల సభలో వివిధసమస్యలను చర్చించి తగు తీర్మానాలుచేశారు. సాయంత్రం 6 గంటలకు మహాసభ. వ్యతిరేకప్రచారకులకు చెంపపెట్టా అన్నట్లు, "చేనేతసంఘాలకు జై," "స్వతంత్ర భారత్ కు జై" అని నినాదాలిస్తూ తండోపతండాలుగా వచ్చారు. 8 వేలకు పైగా కార్మికులు, ప్రజలు వచ్చి కూర్చున్నారు. సుశిక్షితులైన రెండువందలమంది వలంటీర్లు కావలసిన ఏర్పాట్లన్నీ చేశారు.

కంట్రోలు ప్రాధాన్యత

చేనేత ఉద్యమ ప్రారంభకులైన కామ్రేడ్ పుత్సం సత్యనారాయణగారు ప్రారంభోపన్యాసం చేశారు. ప్రపంచపరిస్థితులకు, భారత దేశ స్థితిగతులకు, తద్వారా చేనేత పరిశ్రమకు గల సంబంధాన్ని విశదపరచారు. కంట్రోలు ప్రాధాన్యతను స్పష్టంచేశారు. ఈకంట్రోలును వ్యతిరేకించడానికి సమ్మెలు చేయడమంటే స్వార్థానికి దాసులమై, దేశకళ్యాణాన్ని మరచిపోవడమే అన్నారు.

అధ్యక్షులు ఉపన్యసిస్తూ వ్యతిరేకుల పన్నాగాలను ఖండించారు. నేత కార్మికులు ఇలాంటి వారి వలలో పడకుండా తమసంఘ బలాన్ని వృద్ధిచేసుకోవాలన్నారు.

ఈ సభానంతరం అంతవరకు తటస్థంగా ఉన్నవారుకూడా చాలమంది సంఘంవైపు మొగ్గసాగారు.

★

సత్తెనపల్లి తాలూకా మహాసభ

ఇదేవిధంగా ప్రగడకోటయ్య సత్తెనపల్లి తాలూకా మహాసభనుకూడా విచ్ఛిన్నం చేయ చూచారు. ఆ తాలూకాలో 2600 మగ్గాలున్నాయి. ప్రభుత్వం రేషనింగు అమలుజరిపి 11 నెలలయినా యింతవరకు కార్డు లందని వారనేకులున్నారు. కార్డులున్నవారు కూడా ప్రతి నెల నూలు సరిగా సప్లయికాక నానా అవస్థలు పడుతున్నారు. కొందరు మగ్గాలు మూలపెట్టి వ్యవసాయ కూలీలుగా పనిచేసుకుంటున్నారు. ఈ యిబ్బందుల సంగతి అక్కరలేకపోయింది ప్రగడవారికి. వాటిని తీర్చడానికి కమ్యూనిస్టుల కృషి ఫలితంగా సత్తెనపల్లి, అచ్చంపేట, పణిదం, పెదకూరపాడు మొదలైనచోట్ల ఏర్పడి, ఇంకాఅభివృద్ధి పొందుతూవున్న నేతకార్మికసంఘ ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేయడమే ప్రధానమయింది.

మహాసభ జరగనీయకుండా చేయడానికి మాస్టరువీవర్లు ప్రయత్నాలు చేశారు. తోడి దోపిడీగాండ్రైన సత్తెనపల్లి బియ్యపు వర్తక లైసెన్సుదారులు వారికి తోడయారు. ఈ ముఠా కంతటికీ అండగా నిలబడ్డారు ప్రగడ కోటయ్యా, రంగాకింద పాఠాలు నేర్చుకున్న కమ్యూనిస్టు వ్యతిరేకప్రచారకులు.

ఈ వ్యతిరేక ప్రయత్నాలన్నీ చేనేత కార్మికుల ఉత్సాహవెల్లువ ముందు గడ్డిపోచయింది.

12 వ తేదీ సాయంత్రం బ్యాండు వాయిద్యాలతో వేయిమంది కార్మికులు బయలుదేరి ఊరేగారు. మహాసభకు 65 గ్రామాలనుండి 5 వేలకు పైగా వచ్చారు. వీరిలో ఏవెయ్యమందో నేత కార్మికులు కానివారుంటారు. శ్రీ గోలి ఆదిశేషయ్యగారు సభకు అధ్యక్షత వహించారు. సభను ప్రారంభిస్తూ జిల్లా కంట్రోలు ఆఫీసరయిన శ్రీ పి. వి. సుబ్బయ్య పంతులుగారు - ఇకమీదట నూలుసప్లయి సాఫీగా సాగుతుందని హామీ ఇచ్చారు. అక్రమంగా ప్రవర్తించేవారిపై కఠినచర్య తీసుకుంటామన్నారు. తరువాత పలువురు ప్రముఖులు మాట్లాడారు.

నూలు రేషనింగు ప్రకారం సప్లయి కావాలని, తాలూకాలో రంగుల కార్ఖానా ఏర్పరచాలని మొదలైన తీర్మానాలు చేశారు. జోరున వర్షంకురుస్తున్నా కార్మికులుసభ జయప్రదంగా జరిపారు. 300 మంది కార్మికులకు పద్దవల్లి రైతులు, సాలీలు భోజన సదుపాయాలు చేసి వస్త్రదాతకు, అన్నదాత అండఅన్నారు. వర్షం రావడంవల్ల అప్పటికప్పుడు వంట మొదలైన పనులు చేయవలసివచ్చినా వాలంటీర్లు చాకచక్యంతో కార్యభారం వహించారు.

సెప్టెంబరు దినోత్సవం జరపండి

రైతుల, వ్యవసాయకూలీల పర్వదినమైన సెప్టెంబరు 1 వ తేదీ సమీపిస్తోంది. ఆరోజున రైతులూ, వ్యవసాయ కూలీలూ సమావేశమై గ్రామసమస్యలనుగురించి చర్చించుకొని, గ్రామాభివృద్ధికై, వ్యవసాయాభివృద్ధికై ముందు సంవత్సరమునకు కార్యక్రమము వేసుకోవాలి. రైతుల - వ్యవసాయ కూలీలమధ్య ఐక్యతను వృద్ధినొందించుటకై కూలిరేట్లు, పని గంటలు, ఏరువాక మొదలైన విషయాలలో ఒడంబడికలు గావించుకోవాలి. ఆదినమున ఉదయం బాలబాలికలకూ, యువకులకూ, ఆటల-పాటలతో పోటీలు ఏర్పరచుటద్వారా వారిలో సంఘచైతన్యమును వృద్ధిపొందించుటకు తోడ్పడాలి. సాయంత్రం బహిరంగసభలు పెట్టి, ప్రస్తుత రాజకీయ సమస్యలనుగూర్చి, గ్రామసమస్యలపై ఆనాడు చేసుకొన్న నిర్ణయాలగూర్చి, ఉపన్యాసాలద్వారా రైతులలో ప్రచారం గావించాలి.

ఈవిధంగా సెప్టెంబరుదినోత్సవం బ్రహ్మాండంగాజరిపి రైతులూ వ్యవసాయకూలీలుతమలో గల సంఘటితశక్తిని ప్రదర్శించవలసినదిగా రైతుసంఘాలనూ, సంఘాభిమానులనూ కోరుచున్నాము.

నండూరి ప్రసాదరావు,
ప్రధాన కార్యదర్శి
ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం, బెజవాడ.

రాజమండ్రి స్పిన్నింగు మిల్లును తెరవాలి

రాజమండ్రిలో శ్రీ సత్యనారాయణ స్పిన్నింగుమిల్లు వున్నది. ఈ మిల్లులో సుమారు 250 మంది పనిచేస్తూ యున్నారు. ఈమిల్లు సుమారు 6 మాసాలనుంచి బాయిలర్ రిపేర్ మూలంగా మూసివేసినారు. అప్పటినుండి కూడా మిల్లుయజమానులు బాయిలర్ బాగుచేయించి మిల్లునునడుపుటకు ఏమాత్రం ప్రయత్నంచేయుటలేదు. 6మాసాల నుంచి 250 మందికి పనులులేక బాధపడుతూ యున్నారు. పొరుగువూళ్ళ నుంచి తీసుకువచ్చిన వారు కూడా వున్నారు. వీరిని మిల్లు ఆపివేయగానే పనులనుంచి తీసివేసి, వేరే పనులు చూచుకొనమని చెప్పినారు. ఈ 250 మంది కుటుంబాలు వారానికి 3 రోజులు పస్తులు వుంటున్నారు. ఇందులో కొంతమంది అప్పులతోవున్నారు.

ఈమిల్లులో నెలకు 150 బేళ్ల నూలు తయారు అవుతుంది. ఈమిల్లు తిరగడం మూలంగా నూలుకొరత తీరి చేనేత పారిశ్రామికులకు పనికలుగుతుంది. ఇందు మూలంగా బట్టకొరత తగ్గుతుంది. బట్ట కరువుగావున్న ఈరోజులలో ప్రభుత్వం మిల్లును స్వాధీనం చేసుకొని నడిపించడం ఎంతో అవసరం. ఆంధ్రదేశంలో నూలుమిల్లులు 3 వున్నవి. అందులో ఒకటి యీవిధంగా మూలబడి యున్నది. ఆంధ్రమహాసభవారు, కార్మికశ్రేయోభిలాషులు ఆంధ్రలోవున్న కార్మిక, పారిశ్రామిక సంఘాలు ఆందోళనచేసి, యీమిల్లును ప్రభుత్వం స్వాధీనం చేసుకొనిగాని, యజమానులచేతగాని నడిపించేలాగు చేస్తే, కొంతవరకు గుడ్డకరువు, 250 కార్మికుల కుటుంబాల కష్టాలు కొంతవరకు, గట్టు ఎక్కుతాయి. కార్మిక శ్రేయోభిలాషులు, ఆంధ్రమహాసభవారు, ప్రజలు తీవ్రంగా ఆందోళనచేసి మిల్లు తిరిగేలాగు చేస్తారని ఆశిస్తూయున్నాను.

ఇట్లు,
కంచర్ల సుబ్బారావు,
సెక్రటరీ.
స్పిన్నింగుమిల్లు వర్కర్సుయూనియన్.

చేనేత బట్టకు కంట్రోలు కావాలి

8-8-45 న ఏలూరు తాలూకా రైతుసంఘ కార్యవర్గ సమావేశం నేతవస్త్రములకు కంట్రోలు ధరలు నిర్ణయించవలసినదిగా తీర్మానించింది. సంఘ కార్యదర్శి చేనేతబోర్డు (నాగపూరు)కు తంతి వార్తను పంపించారు.

శనివారప్పేట, కొమడవోలు, నాయుడుగూడెం, వసంతవాడ, పెదపాడు, పాలగూడెం మున్నగు గ్రామాలనుండి వందలాది సంతకములతో మహజర్లు పంపబడినవి. ఇంకను వివిధ గ్రామములలో మహజర్లపై సంతకములు చేయబడుచున్నవి.

పైస్టాండర్డుక్లాత్ స్కీము అమలుచేయబడుట వలన ప్రజలు నేతవస్త్రములపై ఆధారపడవలసివుందని, నేతవస్త్రములకు కంట్రోలు లేక ప్రజలు చాల యిబ్బంది పడాల్సివస్తోందని. చేనేత పారిశ్రామికులకు బట్టలధర కంట్రోలుచేయడం నష్టదాయకం అనే వాదన లోపం, నేతవస్త్రములకు కంట్రోలు చేయడం అసాధ్యం అనే వర్తకుల ఆందోళనలోపం, అర్థంలేదనీ విశదపరచబడింది.

వెంట్రప్రగడలో పోలీసుల దురంతం

వెంట్రప్రగడలో చలసాని కుటుంబరావుగారి యింట్లో నగలుపోయిన సందర్భంలో అనుమానము మీద వెంట్రప్రగడ వాసులైన కూచిపూడి వీర్రాజు, కూచిపూడి సుబ్బయ్య, చలసాని కుటుంబరావు. కొసరాజు వెంకట సుబ్బయ్యగార్ల ప్రోత్సాహంతో గుడివాడ సబ్ యిన్ స్పెక్టరు, సర్కిల్ యిన్ స్పెక్టరు, నలుగురు కానిస్టేబుల్సు కలసి ఆ గ్రామ వాసులైన బొబ్బూరి వెంకటరామయ్య, బొబ్బూరి సూరయ్య, గొల్ల పెంటయ్య, షేక్ నన్నిపీరు, కొప్పూరి జగ్గయ్య అనే వారిని అరెస్టుచేశారు. జూన్ 17, 18, 19 తేదీలలో వీరిని చలసాని కుటుంబరావుగారి ఇంటికి (వెంట్రప్రగడ), తరువాత ముదినేపల్లికి, తీసుకొనివెళ్ళి విపరీతంగా కొట్టినారు. వీరిలో బొబ్బూరి వెంకట్రామయ్య అనే అతనిని మరీ విపరీతంగా కొట్టుటచే అతను రక్తం గ్రక్కుతూ, 21 వ తేదీన గుడివాడ హాస్పటలులో చనిపోయినారు. యీ సందర్భంలోనే దొంగిలించబడ్డ నగలు కొన్నారనే నెపంమీద పేర్ల సుబ్బయ్య, కొప్పరపు భగవయ్య, పేర్ల సుబ్బారావు అనువార్లను అరెస్టు చేసినారు. పేర్ల సూర్యనారాయణ భార్య మెడలోవున్న మంగళసూత్రం సబ్ యిన్ స్పెక్టరు రామారావు తెంచినట్లు, పేర్ల సుబ్బయ్య చేతులను కుర్చీ కాళ్ళక్రింద పెట్టి నొక్కినట్లు, కొప్పరపు భగవయ్య తలవెంట్రుకలు పూడ పెరికినట్లు రూఢిగా తెలుస్తోంది. ఈ కోమట్ల యింట్లో నగలను కూడా పట్టుకొని తీసికొని వచ్చారు. పై అనుమానితులను, కోమట్లను 19 వ తేదీ రాత్రి గుడివాడ సబ్ జైలులో పెట్టినారు. కాని దెబ్బలచే ప్రమాదస్థితిలో వున్న బొబ్బూరి వెంకట్రామయ్యను సబ్ జైలులో పెట్టలేము. చనిపోతాడనే భయంతో అతనిని హాస్పటలులో పడవేశారు. డాక్టరుచే కలరా అని వ్రాయించినట్లు తెలుస్తూవుంది. శానిటరీ డిపార్టుమెంటువారు అతని దోకును మద్రాసు పంపితే, కలరా కాదని సమాధానం వచ్చింది. (పోలీసులు కోమట్లను, ఇతరులను కేసునుండి తీసివేస్తామనీ, కోమట్ల నగలు యిచ్చివేస్తామనీ, మంచి చేసుకొని వారిని తమకు వ్యతిరేకంగా మాట్లాడకుండా చేసుకొన్నారు.) డి. ఎస్. పి. కి, డి. ఎమ్. ఓ. కు వెళ్ళిన టెలిగ్రాముల ఫలితంగా వారు వెంటనే గుడివాడవచ్చి, బొబ్బూర్లి వెంకట్రామయ్య శవాన్ని బయటకు తీయించి, డి. ఎమ్. ఓ. పరీక్షచేయించి కేసు దర్యాప్తు ప్రారంభించినారు. దీనిపై చనిపోయిన అతని తల్లి, అరెస్టయినవారిలో పెంటయ్య, షేక్ నన్నిపీర్ అనేవారూ, కోమట్లూ ఆర్. డి. ఓ ఎదుట జరిగిన విషయం అంతా చెప్పుకున్నారు. ముదినేపల్లి రైతులు కూడా ముదినేపల్లిలో పోలీసులు వీరిని కొట్టుట చూచినామని చెప్పినారు. నెం. 744 కారు డ్రయివరు వీరిని ముదినేపల్లి తీసికొనివచ్చినట్లు చెప్పినాడు.

త్వరలో ప్రభుత్వం డిపార్టుమెంటల్ ఎంక్వయిరీ పూర్తిచేసి, యీదురంతానికి కారకులైన వ్యక్తులపై కేసుపెట్టవలసిందని కోరుచున్నాము.

అనకాపల్లిలో వ్యవసాయశాఖవారి చర్యలు

అనకాపల్లి తాలూకా రైతుసంఘాధ్యక్షులు పెంటకోట వెంకట రమణయ్యగారిలా వ్రాస్తున్నారు :

అనకాపల్లి తాలూకాలో రైతులు హెచ్చుగా చెఱకు పండింతురు. చెఱకుతోటలకు యీ సంవత్సరం జూలై నెలలో వేరుసెనగపిండి వేయవలసిన అవుసరము వచ్చినది. జూలై నెలలో వేరుసెనగపిండి బస్తా అనకాపల్లి మార్కెటులో రు. 5-8-0 నుండి రు. 6-8-0 వరకు అమ్ముచుండగా, అనకాపల్లి వ్యవసాయ శాఖవారు బస్తా రు. 7-0-0 లకు అమ్ముచుండిరి, అందుచేత రైతులు వ్యవసాయ శాఖవారివద్ద వేరుసెనగపిండి కొనలేదు.

సకాలములో వర్షము లేకపోవుటచేత రైతులు వరివిత్తులు ఆలస్యముగా జల్లిరి. అందుచేత వరిఆకు వేగమే ఎదుగుటకుగాను అమోనియాపిండిని వేయవలసి వచ్చినది. ఇప్పుడు (ఆగస్టు నెలలో) అమోనియా మార్కెటులో దొరుకలేదు. (దొంగమార్కెటులో రు. 40 అసలు ఖరీదు 27-12-0) అందుచేత రైతులు వ్యవసాయశాఖవారిని అమోనియాపిండి యిమ్మని అడిగితే, 4 బస్తాల వేరుశనగపిండి కొంటేనే 1 బస్తా అమోనియా ఇచ్చెదమనుచున్నారు. అనవసరముగా రైతులను యిబ్బందిపెట్టడం వ్యవసాయశాఖవారికితగనిపని. వ్యవసాయశాఖవారి యీచర్య అధికోత్పత్తికే దెబ్బగొట్టుచున్నది.

విత్తనములు, ఎరువుల నిమిత్తం ప్రభుత్వంయిచ్చు అప్పులు రైతుల కవసరమగు కాలమున (జూలైలో) వ్యవసాయశాఖవారు యీయలేదు. ఏదో విధంగా రైతులు ఎరువులు కొనివేసిరి. మిగతా వ్యవసాయపు ఖర్చుల నిమిత్తం గవర్నమెంటువారు ఇచ్చు రు. 80 ల అప్పు యివ్వవలసినదని రైతులు అడుగగా వ్యవసాయశాఖవారు 100 కి 50వంతులు ఎరువులుతప్పనిసరిగాకొనాలంటున్నారు.

అదనంగా ఎరువులుకొని రైతులేమిచేసికొనాలో వ్యవసాయశాఖవారుఆలోచించలేదు.

కాబట్టి పై అధికారులు వెంటనే జోక్యం కలుగజేసుకొని, రైతులకు కావలసిన ఎరువు యిప్పించి, అనవసర వస్తువులు వారినెత్తిన రుద్దక, వ్యవసాయ ఖర్చులకుగాను యిచ్చు రు. 80 ల అప్పు వెంటనేరైతులకుయిచ్చేలా చేయాలి.

ఆది ఆంధ్ర పాఠశాలోపాధ్యాయుల అవస్థలు

తూర్పుగోదావరి జిల్లాబోర్డు సభ్యులు, రాష్ట్ర నిమ్నజాతుల ఫెడరేషన్ నాయకులలో ఒకరు ఐన ఈలి వాడపల్లిగారు యిలా వ్రాస్తున్నారు :

ఈ జిల్లాలో విద్యాశాఖాధికారులు కేశనకుర్రు, ఉత్తిమిల్లి మొదలైన గ్రామాల్లో ఆది ఆంధ్రస్కూళ్ళను ఎత్తివేసి, హిందూ పాఠశాలలలో కలిపివేశారు. సవర్ణులు, అవర్ణులు కలసి విద్యనభ్యసింతురని వారి అభిప్రాయమై ఉండవచ్చు. కాని, హిందూ పాఠశాలలకు బదిలీచేయబడిన ఆదిఆంధ్ర ఉపాధ్యాయుల అవస్థలు వర్ణింప శక్యంకాకుండా ఉన్నవి. ఉపాధ్యాయుడు కుర్చీమీద కూర్చుండుటకు వీలులేదు. బయటవాకిట్లో కూర్చొని, పాఠములు చెప్పవలెను. పిల్లల పుస్తకములు ముట్టుకోరాదు. ఈబాధలు, అవమానాలు స్థానిక సవర్ణుల ఒత్తిడివల్ల కలుగుచున్నవి. అనేక స్కూళ్ళలో ఆదిఆంధ్ర విద్యార్థులను చేర్చుకొనుటలేదు. చేర్చుకొమనుచున్నామని రిపోర్టులు ఉన్నా, వాటిలో 100 కి 80 అబద్ధపు రిపోర్టులని నిర్ధారణ చేయగలము.

[ఆది ఆంధ్రులు హిందూమతంనుండి వేరైపోతామంటే, వీల్లేదు హిందూమతంలోనే ఉండాలి - అంటూ పత్రికలలో ప్రకటనలు చేసే రాజకీయ వేత్తలంతా పై ఉదంతాన్నిగూర్చి ఆలోచించవలసిందని కోరుతున్నాం. హిందూమతంలో ఉన్నందుకు వారికి లభించేది యీ అవమానాలేనా? మతం మార్చుకుంటే న్యాయం కలుగుతుందని మా అభిప్రాయం గాదు. హిందూమతంనుంచి దూరం కావద్దని హెచ్చరికలు కురిపించే రాజకీయ వేత్తలంతా పై విధమైన అవమానాలు జరక్కుండా చూడాలి. అప్పుడే, వారు ఏమి చెప్పినా ఆలోచించడానికి వీలు కలుగుతుంది.

— సంపాదకుడు]

(4 వ పేజీ తరువాయి) అనకాపల్లిలో ఒకటి, వ్యవసాయ కళాశాలలను స్థాపించాలి.

ఆంధ్రరాష్ట్రంలోని ఖనిజ సంపద విషయమై పరిశోధనలు ప్రారంభించాలి. దానికి తోడుగనే పరిశ్రమలు నిర్మింపబడుట-ఆయా పరిశ్రమలతోబాటుగా - ఆయా పారిశ్రామిక యింజనీరింగు శాఖలను నేర్పు కళాశాలలను ఏర్పరచాలి. ఉదాహరణకు-బెజవాడ ప్రక్కనున్న కొండపల్లి కొండలలో క్రోమైడ్, క్రోమైట్ లోహములు ఎక్కువగా నున్నవి. ఇచ్చట దొరుకు యీ లోహములు చాల ప్రశస్తములైనవని ప్రతీతి. కాని నేటికిని పురాతన పద్ధతుల్లోనే ఈగనులనడుపుతున్నారు. అధమం రాయినుండి లోహమును తీయు కొలిమి (Furness) గూడ లేదు. ఏలోహము దొరకుప్రాంతములో ఆలోహపరిశోధన సాగాలి. అచ్చట ఆలోహ పరిశోధనాలయాలను నిర్మించాలి. అట్లే రాయలసీమ జిల్లాలలో బట్టల పరిశ్రమ, మున్నగునవి అభివృద్ధి చేయవచ్చు.

మన కర్తవ్యం

పై కోర్కెలన్నియు జాతీయ ప్రభుత్వం తప్ప ఇతర ప్రభుత్వాలు అమలుపర్చజాలవు. కాని అందుకొరకు చేతులు ముడుచుకొని కూర్చొనరాదు. విద్యాభివృద్ధికి ఆందోళన ప్రారంభించిన, ప్రభుత్వం లొంగిరాక తప్పదు. ఆంధ్రరాష్ట్రాభిమాను లెల్లరు ఆంధ్రరాష్ట్రమును సస్యశ్యామలంగా అభివృద్ధి నొందించుటకు, భారీపరిశ్రమల నిర్మాణమునకు తగు విధంగా విద్యను వ్యాపింప జేయడానికి ప్రభుత్వము పూనుకోవాలని, సూచనలను ఆచరణలో పెట్టాలని-ఆందోళన చేయాలి. ఈవిషయంలో విద్యార్థుల కోర్కెలను బలపరచాలి.

చెరువు మరమ్మతు కావాలి

నందిగామ తాలూకాలోని చింతలపాడు గ్రామ చెరువునకు మరమ్మతు లేనందున 18-8-45 న కురిసినవర్షంవల్ల కట్ట తెగి, నీరంతా కిందికి పోయింది. మామూలుగా వేసవికాలంలోనే నీరెండిపోతూంటే, వర్షాకాలంలోకూడా ఎండిపోయే స్థితివచ్చింది; పశువులు త్రాగుటకు నీరెక్కడాలేదు. వెంటనే ముక్త్యాల జమీందారుగారుచెరువుమరమ్మతుకు పూనుకొనేలాచేయవలసిందనిసూర్యదేవరసీతారామయ్యగారుప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు.

(3 వ పేజీ తరువాయి) మేము సంపాదించే సంపాదనంతా ఆయనకుకానుకగాయిచ్చినట్లే. ప్రతీ కార్మికుడు రు. 1½ తక్కువ లేకుండా రోజు1కిసంపాదిస్తాడు. 3000కార్మికుల సంపాదనంటే రు. రు. 4500 లు అన్నమాట. రు. 3700 లు హెచ్చా? రు. 4500లు హెచ్చా? మాగురించి మీటింగులో ఏమీ చెప్పనక్కరలేదు గాని, ఆయన షాహుకార్లు యిచ్చిన కానుకలను చూచుకొంటూ మునిగిపోకుండా, కార్మికులను జ్ఞాపకము ఉంచుకొని వర్తకులను ప్రోత్సహించకుండా వుంటే, మాకు అదే పదివేలు. ఆయన వర్తకులను ప్రోత్సహించినట్లయితే, వర్తకులు బ్లాక్ మార్కెట్లు, హెచ్చులాభాలు సాగిస్తారు. దానివల్ల మాలాంటి బీదప్రజలకు కష్టం ఏర్పడుతుంది" అని అన్నారు. నేను: "అయితే దొంగ వర్తకులను ప్రకాశంగారు ప్రోత్సహిస్తే భయపడతావన్నమాటేగా" అని ప్రశ్నించాను. వెంటనే అతను "ఏమండోయ్! అప్పుడు మేము యింకా హెచ్చు కానుకను ఆయనకు యిస్తాము. యిప్పటికి రోజుకూలీ యిచ్చాము. అప్పుడు తిండిలేక మారక్తాన్ని, మాశరీరాన్ని ఆయనకు కానుకగా యిస్తాము." అని చెప్పాడు. ఆమాటను వింటే నాకుభయం వేసింది. ఇంక అక్కడఉంటే ఒట్టు.

చేనేత ఉద్యమ పురోభివృద్ధికి మార్గం

పుత్సల సత్యనారాయణ

యుద్ధం వచ్చిన తరువాత చేనేతపారిశ్రామికుల సమస్యలు అతి క్లిష్ట మైనాయి. వారి సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్రములో వివిధ రాజకీయాభిప్రాయములు గల వారంతా, నిద్రావస్థలోవున్న చెన్నరాష్ట్ర చేనేత పారిశ్రామికసంఘంలోనే పనిచేయ మొదలు పెట్టారు. అప్పటి నుండి (ఇంచు మించుగా 1944 నుండి) జిల్లా సంఘాలు చైతన్యవంత మైనాయి.

తరతరాలు నేసుకుంటూ వస్తున్న ఈ ఉద్యమ ప్రవాహాన్ని కొన్ని హద్దుల్లో పెట్టక పోతే స్వార్థపరులగు నూలు వర్తకులకు, మాస్టరు వీవర్లకు, ఇబ్బందికల్గుతుంది. వీరంతరిని ఇముడ్చుకున్న రంగాముఠా రాష్ట్రనాయకత్వాన్ని తమ చేతిలో వుంచుకొని, ప్రజాస్వామ్య సూత్రాలకు భిన్నంగా ప్రవర్తిస్తూ వుంది. మండపేట సభలో ప్రజా స్వామ్య సూత్రాలకు విరుద్ధంగా ప్రతినిధులను తీసుకొన్నది. స్వార్థపరులయిన నూలు - బట్టల- వ్యాపారస్థులతోనే నూతన కార్యవర్గాన్ని నియమించుకుంది. నూలు వర్తకులకు, మాస్టరు వీవర్లకు అనుకూలంగా, దొంగమార్కెటుకు సావకాశం వుండేలాగు, నూలురేషన్ కార్డులు పంచింది. గుంటూరు, కృష్ణాజిల్లాలలో సహకార సంఘాలను నిరుత్సాహ పరిచింది.

ఈ అభివృద్ధి నిరోధకపద్ధతిని ఎదుర్కొంటున్న కమ్యూనిస్టులను చేనేతసంఘాలనుండి తొలగిస్తూ తీర్మానించి, అభివృద్ధి పొందుతున్న ఉద్యమాన్ని విచ్ఛిన్నంచేసింది. సంఘ నిర్మాణమునకు సంబంధించిన ఈతీర్మానాన్ని మహాసభలోనే చేయవలెనుగాని కమిటీ మీటింగులో చేయుట క్రమవిరుద్ధమని అనేక జిల్లా, తాలూకా, గ్రామ సంఘములు చెప్పినను, వినలేదు.

అందుచేత చేనేత పారిశ్రామికులను స్వార్థపరులనుండి కాపాడుటకున్నూ, వారి సంఘాలలో పనిచేయదలచిన వారందరికి అవకాశం కల్గించేందుకున్నూ, కార్యక్రమం నిర్ణయించుటకు ఈనెల 18, 19, 20, 21 తేదీల్లో బెజవాడలో తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, కడప, అనంతపురం జిల్లాల నుండి షుమారు 40 మంది చేనేత ప్రతినిధులు సమావేశమైనారు. సంఘ నిర్మాణ సమస్యలు, నూలు పంపకసమస్యలు, నేత మజూరి సమస్యలు, చేనేత సహకారోద్యమ సమస్యలు, ఆధునిక పనిముట్ల సమస్యలు-అనేకం చర్చించి, ఈ దిగువ తీర్మానములు చేసినారు.

తాత్కాలిక కమిటీ

ఆంధ్రరాష్ట్ర చేనేత పారిశ్రామిక మహాసభను త్వరలో జరుపుటకున్నూ, ఈలోపున వివిధజిల్లాలలోని కార్యక్రమాన్ని సమన్వయ పరుచుటకున్నూ ఒక రాష్ట్రకమిటీని తాత్కాలికముగా ఏర్పాటు చేయవలెను. ఆ కమిటీకి పుత్సల సత్యనారాయణగారు అధ్యక్షులుగాను, గుడిమెట్ల గంగరాజుగారు ఉపాధ్యక్షులుగాను, కడుపు రాములుగారు ప్రధాన కార్యదర్శిగాను, యస్. సంజీవప్ప, దొంతు నాగయ్యగార్లు సంయుక్త కార్యదర్శులుగాను, యర్ర త్రిశూల పాణిగారు కోశాధికారిగాను ఇంకా 15 గురు కమిటీ సభ్యులుగాను నియమించుటకు తీర్మానించడమైనది.

వర్తకులు యుద్ధం ముగిసినదని చెప్పి, అమాయకులగు నేత ఆసామీల కూలిని తగ్గిస్తున్నారు. కాని మార్కెటులో ఇంకా బట్టల ధరలు తగ్గలేదు. కాబట్టి ప్రస్తుతమున్న మజూరిలే, తగ్గకుండా, అమలుజరిపించుటకు చేనేత సంఘాలు పాటుబడవలెను.

నూలు పంపకమునకు సూచనలు

నూలు పంపకమునకు ప్రత్యేకంగా యారన్ కంట్రోలు ఆఫీసర్లు ప్రతిజిల్లాలోను నియమింపబడవలెను. తరువాత చేనేత ఇన్‌స్పెక్టర్లు గూడా ప్రతి జిల్లాకు ఒకరైననూ నియమింపబడి, వారు మగ్గాల జాబితా సవరణ, సంవత్సరములో కొన్ని నెలలు నేత, కొన్ని నెలలు వ్యవసాయము చేసుకొనువారి సమస్య, ప్రాంతీయ నూలు సలహా సంఘముల కార్యక్రమము, నూలు రేషన్‌కోసం కొత్తమగ్గాల దరఖాస్తులను విచారించుట, దొంగ మార్కెట్టును పట్టుకొనుట-మొదలగు పనులు సక్రమంగా జరుగునట్లు చూడవలెను.

ప్రభుత్వం జిల్లా కేర్పరచిన నూలు కోటా ఎంతమాత్రము తగ్గకుండా, ప్రతినెలా సప్లయిచేయవలెను. ఇన్‌స్పెక్టర్లు నియమింపబడిన 2 మాసములలోగా సవరణ జాబితా ప్రకారం జిల్లా కోటాలను మార్చవలెను.

వారాని కొక్కరోజునే నూలు అమ్ము పద్ధతిని రద్దుచేసి, వారంలో ప్రతిరోజూ నూలు అంగడి తెరచిఉండునట్లుగా లైసెన్సు రూల్సును మార్చవలెను. నూలు వర్తకులు చేనేత పనివారికి ఏ పరిస్థితిలోను 5 మైళ్ళ కన్నా హెచ్చుదూరంలో లేకుండా, తమ అంగళ్ళను పెట్టుకొనేట్టు చేయవలెను.

ప్రభుత్వం స్థానిక రంగుల కార్ఖానాలకు నేరుగానే తెలుపు నూలిస్తున్నది. వారి ద్వారా రంగునూలు నేతఆసామీలకు పంచబడుతున్నది. ఈపద్ధతివల్లబ్లాకుమార్కెటుకు ఎక్కువ అవకాశము కలుగుచున్నది. కనుక రంగు కార్ఖానాలకు నూలుకోటా యిచ్చు పద్ధతిని రద్దుచేయవలెను. నూలు కోటా ప్రకారం పంపిణీ జరిగిన పిదప, పారిశ్రామికులు వారికిష్టమువచ్చిన రంగు వారికిష్టమువచ్చినచోట వేయించుకొంటారు

జిల్లా నూలు సలహా సంఘము ప్రతినెల ఒకమారైననూ సమావేశం కావలెను. అందులో గత నెలలో ఎంత నూలు చేరినది, ఎంత పంచినది, ఆరంభ అంత్య నిల్వలతో సహా, నెంబరువారీగా ఒక స్టేటుమెంటు తయారుచేసి, ఆఫీసరు యివ్వవలెను. దీనిని తయారు చేయుటకు, జిల్లాలోని నూలువర్తకులందరివద్ద తీసుకొను వ్యక్తిగత నూలు లెక్కల స్టేటుమెంటుల వివరములను అడుగుటకు సంఘములోని ప్రతి సభ్యునకు హక్కుండవలెను.

మాస్టరు వీవర్లకు ప్రాతినిధ్యం ఉండకూడదు

మరిన్ని రీజనల్ నూలు సలహాసంఘములో (పంపిణీ కమిటీ) మాస్టరు వీవర్లకు ప్రాతినిధ్యం ఉండవక్కరలేదు. నూలు వర్తకుల తరపున ఒకరు, చేనేత పనివారి తరపున ఇద్దరు ఉంటే చాలును. ఈ కమిటీ నెలకు రెండుసార్లు సమావేశమవవలెను. అరిజియన్‌లోగల నూలు వర్తకులు నూలు జమాఖర్చుల స్టేటుమెంట్లను వారి ప్రతినిధి ద్వారా ఇవ్వవలెను.

నూలు స్కీములో చేరని మధుర మిల్సు వగైరా మిల్లులు స్కీముకు సంబంధంలేకుండా మాస్టరు వీవర్సుకుగాని, నూలు వర్తకులకుగాని, నూలును సప్లయి చేయరాదు. ఒకవేళ చేసిననూ, జిల్లా మొత్తం స్టాకులో దానిని కలిపి "సమానపంపక" సిద్ధాంతం ప్రకారం స్థానిక ఆఫీసరు మగ్గాలన్నింటికి పంచవలెను.

రేషన్‌కార్డుల సమస్య

నూలు రేషన్‌కార్డులు చాల జిల్లాల్లో (చెన్నరాష్ట్ర చేనేత సంఘంవారి ఆశీర్వచనంతో) మాస్టరు వీవర్లవద్దనే వుండిపోతున్నవి. దీనివల్ల చేనేత పనివాని స్వాతంత్ర్యానికి భంగం కలిగి, తక్కువకూలికైనా ఒకే వర్తకునివద్ద పనిచేయవలసివస్తున్నది. అవసరమైతే నూలుకొనే రోజునతప్ప, మిగతా రోజులలో కార్డు చేనేతపనివారి వద్దనే వుండిపోవాలి. ఎప్పుడుపడితే అప్పుడు మాస్టరు వీవర్ వద్దనుండి తిరిగి పుచ్చుకొను అధికారం వీవరుకు ఉండవలెను.

ఒక కుటుంబంలో అదివరకేమగ్గంవుంటే, మరొక కొత్తమగ్గం పెట్టవలసి వచ్చినపుడు 15 సంవత్సరాలవయస్సుగల వారికి మాత్రమే రేషన్‌కార్డు ఇవ్వవలెను. పైజిల్లాలనుండి వలస వచ్చిన వారికి అక్కడనూలుకోటాను రద్దుచేసి ఇక్కడ యివ్వవలెను........ ఆగస్టులో జాబితాలో చేరకపోయినా ఇప్పుడు నిజంగా మగ్గంవుంటే కార్డు యివ్వవలెను. (అప్పుడు అనేక కారణాలవల్ల చేరి వుండకపోవచ్చు. జిల్లా సంఘాలవారు మారుమూలలకు వెళ్ళకపోయినందున వారి జాబితాలో చేరి వుండకపోవచ్చు - లేదా ఆనాడు ఏవోపన్నులు వేస్తారేమోనని భయంచేత జాబితా తయారుచేయు వానికి చెప్పనివారు వెనకబడిన గ్రామాల్లో ఉన్నారు.)

వర్తకులకు నూలుమీద యివ్వబడిన లాభాలు ప్రస్తుతం అమలులోనున్న గ్రూపింగ్ పద్ధతిమీద యివ్వకూడదు. ఈలాభాలు నూటికింతని నిర్ణయించవలెను.

కోఆపరేటివ్ సొసైటీల్లోచేరి, వాటికి నేస్తున్న మగ్గాలకు కొన్నిచోట్ల నూలు వర్తకుల వద్దనున్నకోటాలు రద్దుచేయలేదు. ఇట్టి కోటాలు రద్దుచేయకపోతే దొంగమార్కెటు పెరుగుతుంది గాబట్టి వాటిని ఎప్పటికప్పుడు రద్దుచేస్తుండవలెను.

సహకార సంఘాల నిబంధనలు

సహకార చేనేత సంఘాలు చరిత్రలో ప్రారంభదశను దాటినవి. ప్రస్తుతదశలో స్వార్థపరులగు మాస్టరువీవర్లు వీటి అభివృద్ధిని అరికడుతున్నారు. కనుక వారిని వెంటనేఅధికారపదవులనుండి తొలగించాలని సొసైటీల రూల్సులో ఒకనిబంధనగా యేర్పరచవలెను. ప్రావిన్షియల్ సొసయిటీ ఒక సెంట్రల్ టెక్స్టయిలు స్కూలును స్థాపించాలి. ప్రతి సొసైటీకి చుట్టుపక్కల 5, 6 మైళ్ళలోగల మగ్గాలన్నింటిని చేర్చుకొనుటకు డిపార్టుమెంటువారు, చేనేత సంఘాలు ప్రచారం చేయాలి. మూలధనానికి కనీసం 8 రెట్లు అప్పు సెంట్రల్‌బ్యాంకు లివ్వాలి. 3 నెలకొకసారి "ఇన్‌టెరిం" ఆడిట్ చేయించాలి. ప్రతి సొసైటీ మెంబరుకు ఆటోమేటిక్ మగ్గాలు మొదలగు ఆధునిక పనిముట్లుయిచ్చి, ప్రోత్సహించి సప్లయి చేయాలి. ఎక్కువ కిర్సనాయిలు రేషన్‌కు, గంజి నిమిత్తం నూకల రేషన్‌కు, సాయం చేయాలి.

ప్రావిన్షియల్ సొసైటీవారు ఒక నూలు మిల్లును వెంటనే స్థాపించి, అసలుధర మీద స్వల్పలాభంతో ప్రాథమిక సొసైటీలకు నూలు సప్లయి చేయాలి. ప్రస్తుతము స్వార్థపరులగు మాస్టరు వీవర్లు వగైరాల చేతిలో సొసైటీలు వుంది. సరిగా పనిచేయక, రద్దు చేయబడుటకు సిద్ధంగా ఉన్నాయి. అట్టిసొసైటీలనుండి వారిని తొలగించి, పునరుద్ధరించుటకు సొసైటీలో సభ్యులు కృషి చేయవలెను.

ఇప్పుడేర్పడిన ఆంధ్రరాష్ట్ర చేనేత సంఘాన్ని దీని అనుబంధ జిల్లా, తాలూకా, గ్రామ సంఘాలను ప్రభుత్వము గుర్తించి నూలు పంపకపు విధానములో వీరికి కూడా ప్రాతినిధ్యం యివ్వవలెనని ప్రభుత్వపువుద్యోగస్తులను కోరుచున్నాము.

ప్రభుత్వానికి కొన్ని సూచనలు

ఈ పారిశ్రామికుల భావి అభివృద్ధికి ప్రభుత్వం యీ క్రింది సూచనలను దృష్టియందుంచుకొనికృషిచేయవలెనని కోరుచున్నాను.

1. నూలుకిఎప్పటికప్పుడున్యాయమైనధరలు నిర్ణయిస్తూ నూలు కంట్రోలును సాగించాలి.

2. ఈ నూలు సాధ్యమైనంత వరకూ నేరుగా చేనేత పనివారికి అందుటకుగాను, నూలు వర్తకుల దోపిడి విధానానికి హద్దులు యేర్పరచడానికిగాను, ప్రభుత్వం స్వయముగా నూలు డిపోలను, కో-ఆపరేటివ్ సొసైటీలను పెట్టవలెను.

పై విధంగానే బట్టలు కొనేవారికి - నేసేవారికి మధ్యనున్న వర్తకులను సాధ్యమైనంత వరకు తగ్గించి పారిశ్రామికులు న్యాయమైన శ్రమఫలితం పొందడానికిగాను, బట్టలవర్తకుల బారినుండి పారిశ్రామికులను రక్షించడానికిగాను, కో-ఆపరేటివ్ సొసైటీలు పూనుకొనవలెను.

3. పారిశ్రామికులు సాధ్యమైనంతవరకు పురాతన పద్ధతులు వదలివేయాలి. ఆధునిక పనిముట్లు, అనగా ఆటోమేటిక్ మగ్గాలు, పవర్ మగ్గాలుపయోగించాలి. వీటిని కొనుటకు అప్పుల సౌకర్యం ప్రభుత్వమే సహకార పరపతి సంఘాల ద్వారా చేయించాలి. టెక్నికల్ స్కూళ్ళు - ప్రదర్శనాలు వీరికోసం ఏర్పాటుచేయాలి.

నూలుకొరత, కూలికోత, దొంగమార్కెటు, సహకారోద్యమ ప్రతిబంధకాలు, సాంఘిక బానిసత్వం మొదలయిన ఎన్నో సమస్యలు పారిశ్రామికులను యెదుర్కొంటున్నాయి. వీటిని పరిష్కారం చేసుకోవాలి. కాని ప్రగడ కోటయ్య ముఠా వారు, ఐక్య ఉద్యమాన్ని నిర్మించటానికి మారుగా విచ్ఛిన్న కార్యక్రమానికి దిగారు. చేనేత పారిశ్రామికుల సమస్యలను పరిష్కరించుటకుగాను "ఆంధ్రరాష్ట్ర చేనేతపారిశ్రామికసంఘా"న్ని యేర్పరచవలసి వచ్చింది. ఈ సంఘంలో పారిశ్రామికులంతా సభ్యులుగాచేరి బలపరచి వుద్యమాభివృద్ధికి తోడ్పడవలెను.

దొంగవ్యాపారులను ఉరితీయాలి

— నె ప్రహా

గుంటూరులో 'కృష్ణాశ్రమం' అని హరిజనుల పారిశ్రామికపాఠశాల ఒకటుంది. దీనికి మేనేజరు మద్ది రంగయ్యగారు. ఈఆశ్రమంలో కుర్చీలు, బెంచీలు, సిమెంటు సామానులు, చేస్తారు. దీనికి ప్రభుత్వం ఇనుము కోటా ఇస్తుంది. ఈ ఇనుముతో నాగటి కర్రులు, బండిపట్టాలు, మొదలైన వ్యవసాయ పనిముట్లు చేసి,అమ్మడానికి లైసెన్సు ఉంది. యుద్ధపురోజుల్లో అన్ని విధాల ఆదాయము అమితంగా సంపాదించ వీలున్న ఈ వ్యాపారశాఖను రంగయ్యగారు స్వయంగా తన చేతిలో పెట్టుకున్నారు.

ఈనెల 6వ తేదీని ఇనగంటి కృష్ణమూర్తి అనే తాడికొండ రైతు బండిపట్టాలు, ఇరుసు కావలసిఉండి వెళ్ళారు. రంగయ్యగారు పట్టాలజత రు. 50 లు చెప్పారు. ఎక్కడా దొరకడంలేదు కాబట్టి, ఆరైతు సరే అని బయానాఇచ్చి వెళ్ళాడు. సాయంత్రంవచ్చి, పట్టాలజత రు. 50 లకు, ఒక ఇరుసు 16 రూపాయలకు, కొని మోయించుకొని బయటికి వచ్చాడు. కామ్రేడ్ మొక్కపాటి వెంకటేశ్వర్లూ, కమర్షియల్ టాక్సు ఆఫీసరూ అతనికిఎదురై, తిరిగిలోపలికితీసుకువెళ్ళారు. రంగయ్య ఎదుట, మరో ఇద్దరు పెద్దమనుష్యుల ఎదుట ఆసరుకును తూకంవేయించారు. పట్టాలు 8¾ మణుగు మాత్రమే తూగాయి. ఏ లెక్కప్రకారం అమ్మారండీ?అని ఆఫీసరు అడిగారు. వర్కింగు ఛార్జీలు రు. 18 లు, ధర్మం రు. 4 లు, ముడి యినుము రు. 28, అని రంగయ్య లెక్కచెప్పారు; ఆ లెక్కనే అమ్ముతున్నానని ధీమాగా అన్నాడు. రశీదులు కూడా యిస్తున్నానని, దోషమేమీ లేనట్లు చెప్పేశాడు; ఇదంతా కమర్షియల్ టాక్సుఆఫీసరు రికార్డుచేసుకొని వెళ్ళారు.

కంట్రోలురేటు చూడండి. ఏడుమణుగు తూగే పట్టాల ఖరీదు రు. 27-6-0 లు. కాని రంగయ్య ఇచ్చిన స్టేటుమెంటు ప్రకారం 8¾ మణుగు యినుముకి రు. 28 లు వసూలు చేశాడు. దీనికి కంట్రోలురేటు రు. 12-4-0 మాత్రమే. అంటే యినుము ఖరీదులోనే రంగయ్య రు. 15-12-0 అధిక లాభం తీశాడన్నమాట. ఇక 18 రూపాయిలు వర్కింగు ఛార్జీలేమిటో దేవుడికే తెలియాలి. ధర్మం రు. 4 లట; రైతుల నోరుగొట్టి కూడబెట్టే ధర్మమేమిటో!

ఎవరీ రంగయ్య?

ఇంత దారుణమైన దొంగ వ్యాపారానికి ఒడిగట్టిన ఈ మద్ది రంగయ్య ఎవరు?

ఈయన ఒక సంపన్న గృహస్థు. 1930 నుంచి ఆస్తి, వ్యాపారం అంతా కుమారుడు సుదర్శనానికి వప్పగించాడు. ఆ సుపుత్రుడు లక్షలార్జిస్తూ ఉంటే, ఈయన దేశసేవకుడనంటూ కాంగ్రెసు ఉద్యమాల్లో ప్రవేశించాడు. అరుదయిన త్యాగి అంటూ, సర్దార్ గొల్లపూడి సీతారామశాస్త్రిగారు ఇతన్ని 'గాంధీ సేవాసంఘం'లో చేర్చుకోమని గాంధీజీకి సిఫార్సు చేశాడు; కాని ఇతన్ని బాగా ఎరిగిన గుంటూరు కాంగ్రెసు వర్గాలు, "కోట్లు కొడుక్కిచ్చాడు. కుంటికాలు కాంగ్రెసు కిచ్చాడ"ని చెప్పుకుంటారు. ఈయనే 'ఆగష్టు విప్లవకారుడ'నంటూ జైలుకివెళ్ళి, "అనారోగ్య కారణాలవల్లనే" అంటూ బయటికి వచ్చాడు.

మొదటినుంచీ ఇతని రక్తనాళాల్లో జీర్ణమయిపోయిన వ్యాపార బుద్ధి, దురాశలే ఈనాడు దొంగ మార్కెట్టులో ప్రతిబింబించాయి. దొంగ వ్యాపారులను తూర్పారబడుతూన్న కమ్యూనిస్టులంటే ఈ పెద్దమనిషికి "మహ చెడ్డబాధ"ట; తీరా బయటపడేసరికి, తన మనుషులను కమర్షియల్ టాక్సు ఆఫీసరు చుట్టూ తిప్పుతున్నాడని తెలుస్తుంది. ఇలాంటివారిని దేశభక్తులని నెత్తినబెట్టుకొని పూజించాలా? ప్రజా పీడనపరులని ఛీకొట్టి తూర్పారబట్టాలా?

బుక్కపట్టంలో

ఈ రకం ఇంకా వుంది. బుక్కపట్టంలో (అనంతపురం జిల్లా)లో జి. సత్యనారాయణ అని ఒక వర్తకు డున్నాడు. ఈయన తాలూకా కాంగ్రెసు అసెంబ్లీ కన్వీనరుగారు. కాబట్టి 'దేశభక్తుల' జాబితాలో కెక్కపోయాడు.

ఈయన 11-6-45 న రు. 19-1-0 కంట్రోలు రేటుగల గుడ్డను ఒక మేడాపురం రైతుకు రు. 24-14-0 లకు అమ్మాడు. స్థానిక కమ్యూనిస్టులు దీనిని తెలుసుకొని, అదనంగా వసూలుచేసిన డబ్బును తిరిగి ఆ రైతుకు వాపసు చేయించారు. మళ్ళా ఇతను 25-6-45 న రు. 7-15-0లు విలువచేసే గుడ్డను 12-6-0లకు అమ్మాడు. తిరిగి కమ్యూనిస్టులు పట్టుకున్నారు. అతనికింకా బుద్ధివచ్చినట్లు లేదు.

వేసుకున్న వేషం ఏదైనా సరే ప్రజాకంటకులకు తగినశాస్తి చేయాలి. ప్రజలు వీరిని బట్టబయలు చేయాలి అధికారులు తగిన విధముగా శిక్షించాలి.

●

జగ్గన్నపేటలో దొంగవ్యాపారం

జగ్గన్నపేట (తూర్పుగోదావరిజిల్లా)నుంచి దొంగవ్యాపారంకేసుల జాబితాఒకటివచ్చింది. తాళ్ళ పేర్రాజు అనే కిరాణా వర్తకుడు పంచదార, గోధుమలు, మొదలైన వాటిలో విపరీతంగా దొంగవ్యాపారం సాగిస్తుండేవాడు. నెలకు 18 మణుగుల పంచదార వస్తున్నా, ప్రజలకేమీ అందేదికాదు. కాని, 28-7-45న జగ్గన్నపేట అయ్యరుకి పర్మిట్ లేకుండా 16 వీశల పంచదార అమ్మాడు. వలంటీర్లు పట్టుకున్నారు. ఆదివరకు లెక్కచేయకుండా ఉండిన పేర్రాజు దానితో దిగివచ్చి, గ్రామ మునసబు, మరికొంతమంది పెద్దల ఎదుట, ఇకఎప్పుడూ ఇలా చేయనన్నాడు. అప్పటికి తన దగ్గరున్న 6 మణుగుల పంచదారను 200 మందికి కంట్రోలు రేటుకి పంచి పెట్టాడు. ఇకమీదట కమ్యూనిస్టులు తయారు చేసిన లెక్కల ప్రకారమే అమ్ముతానని వాగ్దానం చేశాడు.

ఆ గ్రామంలోనే పిండి రామయ్య అనే మరో వర్తకుడు లైసెన్సు లేకుండా పంచదారను దొంగతనంగా అమ్ముతున్నాడు. గుండుమాను వెంకటచలం అనే హోటల్ అతనికి 8 వీశలు దొంగతనంగా అమ్మగా, వలంటీర్లు పట్టుకున్నారు. వెంకటచలాన్ని, గ్రామమునసబుని వెంటబెట్టుకొని రాతోలు కమర్షల్ టాక్సు ఆఫీసరుదగ్గరకు వెళ్ళారు. ఇలా పట్టుకోడానికిమీకెవరిచ్చారు, అధికారం? అని ఆ ఉద్యోగి వలంటీర్లను కసిరాడు. పంచదారతో సహా అతనిని వదలిపెట్టారు; మొన్న 5 వ తేదీ వరకు ఏలాంటి చర్య తీసుకోలేదు.

ఆ గ్రామంలోనే కొందరు మాస్టరువీవర్సు నూలు దొంగవ్యాపారం విపరీతంగా సాగిస్తున్నారు. 28-7-45 న బండార్లంక గోరు కృష్ణయ్య 40 నెంబరు నూలు 30 పౌన్లు దొంగమార్కెట్టులోకొని తీసుకుపోతూండగా, చేనేత సంఘ వలంటీర్లు పట్టుకొని నగరం పోలీసుస్టేషనుకు వప్పజెప్పారు. ఆస్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టరు కృష్ణయ్యను విడిచిపెట్టారు. ఇదేమని అడిగితే, అతను రంగులనిమిత్తం తీసుకుపోతున్నాడని, ఇలాంటి వారిని ఆపడానికిగాని, పట్టుకోడానికిగాని మీకేమి అధికారముందని గద్దమాయించారు.

ఈనెల 4 వ తేదీన కొత్తపేట డివిజను బిళ్ళ వెంకట్రావు దొంగ మార్కెట్టులో 40 నెంబరు నూలు 17½ పౌనులు కొని తీసుకుపోతూ ఉంటే వలంటీర్లు పట్టుకొని అక్కడ బీటులో ఉన్న 68 నెంబరు కానిస్టేబుల్‌కి వప్పజెప్పారు. అతను నాకేమీ తెలియదు. మీ సంఘానికి తీసుకెళ్ళండని వింత సమాధానం చెప్పాడు. ఇంతలోకి వెంకట్రావు బంధువులు కొంతమంది ఖాదీలలో వచ్చి వలంటీర్లమీద దౌర్జన్యంచేసి వెంకట్రావుని తీసుకుపోతున్నా, కానిస్టేబుల్ చూస్తూ ఊరుకున్నాడు; ఈ విషయం డిప్యూటీ సూపరింటెండెంటుకి తెలియజేశారు.

అధికారుల ఈ ఉపేక్షభావం దొంగ వ్యాపారులకు మరింత ప్రోత్సాహకారిగా ఉంది. పై అధికారులు దీని సరిచేయాలి. దొంగ వర్తకులను విడిచిపెట్టకూడదు.

●

నూలు దొంగవ్యాపారి పట్టుబడ్డాడు!

పులివెందుల తాలూకా సింహాద్రిపురంలో యిద్దరు నూలుడీలర్లు వున్నారు. ఈగ్రామము నుండి, చేనేత కార్మికసంఘం స్థాపించుముందు, యితర తాలూకాలకు ముఖ్యంగా అనంతపురం జిల్లా మేడికుర్తి, తిమ్మంపల్లె వగైరాగ్రామాలకు నూలులో బ్లాక్‌మార్కెట్టు సాగింపబడు చుండేది. నూలు దొరకక చాలామంది చేనేతగాండ్రు నానా అవస్థలు పడేవారు. సంఘం యేర్పడిన నాటనుండి చేనేత కార్మికులు సంఘ చైతన్యంతో బ్లాక్‌మార్కెట్టును అరికట్టేందుకు కృషిచేశారు.

3-8-45 తేదీ అనంతపురంజిల్లా మేడికుర్తి నివాసి, ప్రసిద్ధిచెందిన నూలువ్యాపారి సనంతు నాగప్ప అనే ఆసామి యింకా ముగ్గురు అనుచరులతో సహా సింహాద్రిపురం నుండి నూలును దొంగతనంగా తీసుకుపోడానికివచ్చాడు. కామ్రేడ్స్ వి. కొండారెడ్డి [illegible]గురు వర్కర్లు రాత్రంతా కాపలా కాచారు. ఆరాత్రినూలునుతీసుకుపోలేకపోయాడుదొంగ వ్యాపారి. కాని పగలు నిర్లక్ష్యంగాయుంటారని ధీమాతో ధైర్యం చేసుకొని 4-8-45 తేదీ [illegible] యందాదాపు 10-30 గంటలప్పుడు తన అనుచర వర్గముతో 10పెట్టెలు (100 పౌనులు) 16, 20, 26, నెంబర్లనూలు తీసుకుపోతుండగా కామ్రేడ్స్ వి. కొండారెడ్డి గ్రామము వెలుపల బుద్ధయ్య సత్రముదగ్గర పట్టుకొన్నారు.

గ్రామ మేజిస్ట్రేటును పిలుచుకొనివచ్చి, పంచాయితీచేసి, సదరు నూలును గ్రామ మేజిస్ట్రేటు స్వాధీనంలోఉంచి, టెక్స్టైల్ కంట్రోలు ఆఫీసరుగార్కి (కడపజిల్లా) రిపోర్టు చేయబడింది. కడపజిల్లా కంట్రోలు ఆఫీసరుగారు ఈ దొంగవ్యాపారస్తులపైన తగిన చర్య తీసుకోవాలి.

ఉత్తరవిశాఖ పరిస్థితులు

విశాఖజిల్లా పీపుల్సు రిలీఫ్‌కమిటీ ఈనెల 6 వ తేదీన అనకాపల్లిలో డాక్టరు పాలకోడేటి గురుమూర్తిగారి అధ్యక్షతన జరిగింది. కార్యదర్శి కామ్రేడ్ కోడుగంటి గోవిందరావు ప్రస్తుత పరిస్థితులను గురించి రిపోర్టు ఇచ్చారు.

ఉత్తర విశాఖలో చీపురుపల్లి, సోంపేట, టెక్కలి, ఇచ్ఛాపురం తాలూకాల్లో వర్షాలు లేక వరిపంటకు చాల దెబ్బతగిలింది. మెట్టపంట చెడిపోయింది. దీనికి తోడు వ్యవసాయానికి అవసరమైన పనిముట్లు రైతుల అందుబాటులో లేవు. వీటన్నిటి ఫలితంగా కొన్ని గ్రామాల్లో రైతులకు వ్యవసాయమంటే విముఖత కూడా కలుగుతూంది.

పంటలు లేక రైతులిలా బాధపడుతున్నా, జమీందారులు శిస్తులు గుంజడం మానలేదు. పాతబకాయీలకు జప్తులు కూడా నిర్దాక్షిణ్యంగా సాగిస్తున్నారు. తలతంపర ముఠాలో రైతులవద్ద ఏమీ మిగలక పోవడంవల్ల కొబ్బరి తోటలపై డిక్రీ అమలు జరుపుతున్నారు.

ఈ బాధలు చాలవన్నట్లు ప్రొక్యూర్‌మెంటు ఆఫీసర్లు విత్తనాలకైనా మిగల్చకుండా గింజలు తీసుకుపోతున్నారు. ఇలాంటి పరిస్థితులనుండి ప్రజలను కాపాడాలంటే ప్రభుత్వం అవసరమైన ప్రాజెక్టులను నిర్మించాలి. ఒక ఏడాదిగ ఎంత ఆందోళనచేసినా లాభం లేకుండా ఉంది. ఈ విషయమై ప్రజలింకా ఆందోళన చేయాలి.

కరువు పరిస్థితులిలా ఉన్నప్పుడు ప్రభుత్వం భోజనశాలలను ఎత్తివేయకూడదు.

వర్షాలు ప్రారంభంకాగానే మలేరియా మొదలైన జాడ్యాలు తిరిగి తలచూపుతున్నాయి. ప్రభుత్వంవెంటనేఈదిగువచర్యలతీసుకోవాలి. గృహపరిశ్రమలను నెలకొల్పి కొనుగోలుశక్తి ఎక్కువ చేయాలి. చేపల వలలకు తగిన నూలును వ్యవసాయపనిముట్లను సప్లయి చేయించాలి. ఉత్తర విశాఖలో జమీందారులచేత శిస్తులు 3 సంవత్సరాలకయినా వాయిదా వేయాలి. మలేరియా నివారణకు జాగ్రత్త వహించాలి. కోస్తాగ్రామాల్లో కొనుక్కోలేక బీదలకు గుడ్డలు ఉచితంగా ఇప్పించాలి.

నౌపడాలోని ఉచిత భోజనశాలను అక్టోబరు ఆఖరువరకు నడపడానికి అందులో రాట్నపరిశ్రమను నెలకొల్పడానికి రు. 850 మంజూరుచేశారు. అక్టోబరు ఆఖరు వరకు 5 గురు వలంటీర్లచేత పని చేయించడానికి రు. 375 లు మంజూరుచేశారు.

Editor : M. Chandrasekhara Rao, Printed and Published by Katragadda Rajagopala Rao at Prajasakti Press, Governorpet - Bezwada

కృష్ణాపుష్కరాల్లో యాత్రికుల క్షేమం కోసం పాటుపడిన 'ప్రజారక్షకదళ' సభ్యులు





విశాఖజిల్లా ట్రేడ్‌యూనియన్ మహా సభ. వేదికపై కామ్రేడ్ భద్రం మాట్లాడుతున్నాడు.

విశాఖజిల్లా ట్రేడ్‌యూనియన్ మహా సభలో మరొక దృశ్యం. సభకు వచ్చిన 6000 మంది ప్రజల్లో ఒక భాగం.

END OF ISSUE